నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
మంగళవారం డిసెంబర్ 19,2023 www.navatelangana.com

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డుకు చెందిన వట్టి కొండ విజయలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఆమె మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రావుల వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

అవిశ్వాస తీర్మానం కొనసాగించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



తెలంగాణ మునిసిపాలిటీల చట్టం, 2019లోని సెక్షన్-37 ప్రకారం గత జనవరిలో నందికొండ మున్సిపల్ చైర్పర్సల్ కర్ణ అనూష రెడ్డి పై పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని కొనసాగించాలని కోరుతూ నందికొండ మున్సిపల్ కౌన్సిలర్లు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,మోహన్ రావు, మంగత నాయక్,రమేష్ జి,శిరీష మోహన్ నాయక్,ఆదాసు నాగ రాణి,నిమ్మల ఇందిరా గౌడ్, అన్నపూర్ణ తదితరులున్నారు.

సమస్యల్లో..మున్సిపాలిటీలు

- జీతాలు చెల్లింపునకు నిధుల్లేవు
- పట్టణప్రగతి నిధులు రాక ఏడు నెలలు
- పెండింగ్‌లో కాంట్రాక్టర్ల బిల్లులు
- ఆదాయం తక్కువ-ఖర్చు ఎక్కువ
- మున్సిపాల్టీ ఆదాయం ప్రభుత్వ ఖాతాలో జమ

నవతెలంగాణ-సూర్యాపేట

గత ప్రభుత్వం చేసిన అనాలోచిత నిర్ణయాలతో మున్సిపాల్టీల ఆదాయం ప్రభుత్వ ఖాతాలో జమ అవుతుండడంతో రాష్ట్రంలోని మున్సిపాలిటీలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నాయి. జీతాలు చెల్లించేందుకు నిధులు కూడా లేవు. ఏడు నెలలుగా పట్టణ ప్రగతి నిధులు రావడంలేదు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేని పరిస్థితి నెలకొంది.

తెలంగాణ రాష్టం ఏర్పడిన తర్వాత రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలంగాణ ప్రభుత్వం సంకల్పించింది. అందుకుగాను రాష్ట్రంలో ఉన్న 119 మున్సిపాల్టీలలో మౌలికవసతుల సంకల్పనకు పూనుకుంది. గతంలో ఉన్న మున్సిపాల్టీల సంఖ్య కంటే అదనంగా మేజరు గ్రామ పంచాయతీలను మున్సిపాల్టీలుగా చేయడంతో పాటు గ్రామాలను మున్సిపాల్టీలలో విలీనం చేసి అభివృద్ధి కి పెద్ద పీట వేయాలని సంకల్పించింది. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే 14వ 15 వ ఆర్థిక సంఘంగ్రాంట్‌లకు పట్టణ ప్రగతి గ్రాంట్‌లను కలిపి ఫిబ్రవరి 2020 నుండి మున్సిపాలిటీలకు నెలవారీ గ్రాంట్ కింద నిధులు మంజూరు చేస్తూ వచ్చింది.ఈ నిధుల నుండి ప్రజలకు ఉపయోగమైన శ్మశానవాటికలు,డంపింగ్ యార్డులు,పబ్లిక్ మరుగుదొడ్లు,ఇంటిగ్రేడెడ్ మార్కెట్‌ల నిర్మాణం ,షాపింగ్ కాంప్లెక్స్‌లు ,పుట్‌పాత్‌లు,నీటి సరఫరా లైన్‌లు ,పచ్చదనం పెంపు ,కొన్ని రకాల మౌలిక వసతులు చేపట్టడం జరిగింది.ఈ పై పనులు పూర్తి కాగానే జిల్లా కలెక్టర్ ,అడిషినల్ కలెక్టర్ల అనుమతితో మున్సిపాల్టీ లలో రోడ్లు ,డ్రైన్లు ,కల్వర్టు లు కరెంట్ బిల్లులు,సిబ్బంది జీతభత్యాలు, ఇతర పనులను చేసుకునే అవకాశం ఉందని పురపాలక సంచాలకులుగా పనిచేసి రిటైర్డ్ అయిన ఎన్.సత్యనారాయణ రివ్యూ సమావేశంలో చెప్పారు. దీంతో పలు మున్సిపాల్టీల్లో వచ్చిన ఆదాయంతో పాటు ఇక రాబోవు ఆదాయంను దృష్టిలో పెట్టుకొని అధికారులు రూ.లక్షలలో పనులు చేయించారు.కానీ 7 నెలల నుండి పట్టణ ప్రగతి నిధులు మంజూరు కాక పోవడంతో లక్షలలో కాంట్రాక్టర్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.ఇక కొన్ని మున్సిపాల్టీలలో కరెంట్ బిల్లులు ,వీధి దీపాలు మెయింటనెన్స్ చేసే ఈఈఎస్ఎల్ పేమెంట్‌లు ,మున్సిపాల్టీలలో పని చేస్తున్న కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ సిబ్బంది జీతాల చెల్లింపులు నిలిచిపోయాయి.

అసలు మున్సిపాల్టీ ఆదాయము ఎటు పోతున్నది ...?

ఉమ్మడి రాష్టంగా ఉన్నప్పటి నుంచి తెలంగాణరాష్ట్రం వచ్చిన తర్వాత 2018 వరకు కూడా మున్సిపాల్టీలకు ఇంటిపన్నులు, నల్లా బిల్లులు, స్టాంపు డ్యూటీ (రిజిస్ట్రేషన్‌పై పన్ను) ఎంక్రోచ్‌మెంట్ పన్ను, ఎంటర్‌టైన్ పన్ను,వ్యాల్యూ వేషన్, బర్త్,డెత్ సర్టిఫికెట్స్ జారీఫీజు, ఓనర్ షిప్ సర్టి ఫికేట్స్ జారీ పీజులు,భవన నిర్మాణం అనుమతి ఫీజులు,అద్దెలు, ఖాళీ స్థలాలపై పన్ను విధించి



మంన్సిపల్

సాధారణ నిధుల కింద ఆదాయం సమకూర్చుకునే వారు. ఈ నిధులకు సరిపడా సిబ్బందిని నియమించుకొని వారికీ జీతభత్యాలు, పారిశుధ్య నిర్వహణ మెయింటనెన్స్, మౌలిక వసతులు, పండుగలు ,ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించే వారు. కానీ 2018 నుండి మున్సిపాల్టీలకు రావలసిన స్టాంపు డ్యూటీని ప్రభుత్వం మున్సిపాల్టీలకు ఇవ్వకుండా నేరుగా ప్రభుత్వ అకౌంట్ లో జమ చేసుకుంటున్నది.అదేవిధంగా వాణిజ్య పన్నుల శాఖ నుండి రావలసిన అదాయం జీఎస్టీ వచ్చాక మున్సిపాల్టీలకు రూపాయి కూడా రావడం లేదు. 2019లో రూపొందించి కొత్త చట్టం వల్ల మున్సిపాల్టీ నుండి ఎలాంటి ధృవీకరణ పత్రాలు జారీ కావడం లేదు. బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్స్ నేరుగా మీ సేవ అకౌంట్‌ల ద్వారా ప్రభుత్వ అకౌంట్‌లో జమ అవుతున్నాయి. నేరుగా ఇచ్చే భవన నిర్మాణం అనుమతులను టిఎస్‌బిపాస్ విధానం ద్వారా మున్సిపాలిటీలలో ఫీజు జమ కావడంలేదు. అది కూడా రాష్ట్ర ప్రభుత్వంఏర్పాటు చేసిన అకౌంట్‌లో జమైన తర్వాత సకాలంలో మున్సిపల్ అకౌంట్‌లలో జమ కావడం లేదు.అసలు మున్సిపాల్టీలలో ఎన్ని భవనాలకు అనుమతి ఇచ్చారు...ఎంత ఆదాయం ప్రభుత్వ అకౌంట్‌లో జమ అయ్యింది....ఎంత మున్సిపాలిటీ అకౌంట్‌లో జమ చేస్తున్నారో లెక్కా పత్రం లేదు. దీని వల్ల ప్రభుత్వం ఇచ్చే నిధుల మీదనే మున్సిపాల్టీలు ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇంటిపన్ను, నల్లా బిల్లుల వసూలులో కూడా ఆశించిన ఆదాయం మున్సిపాల్టీలకు రావడం లేదు.

పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తం

పట్టణాలలో పారిశుధ్యనిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. అధికారుల అలసత్వం, సిబ్బందిపై అజమాయిషీ లేక పోవడంతో పాటు సరిపడా సిబ్బంది లేక పోవడం ఇబ్బందులకు దారి తీస్తుంది. ఇందులోనే సిబ్బంది వున్న ప్రాంతాలలో మంత్రులు, శాసన సభ్యులు, కలెక్టర్,అడిషినల్ కలెక్టర్,చైర్మెన్ పాలకమండలి సభ్యులు, అధికారుల ఇండ్లలో సిబ్బందితో పని చేయించుకుంటున్నారు.దీంతో పారిశుధ్యం పడకేస్తుంది.ఇదిగాక జిల్లా స్థాయిలలో ఉన్న అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ కార్యక్రమాలకు మున్సిపల్ సిబ్బందితో పనులు చేయిస్తున్నారు.వార్డులు పెరిగినాఆశించిన సిబ్బంది లేకపోవడం వల్ల కూడా పనులు చేయించలేని దుస్థితి నెలకొంది.

నాణ్యత లేని పనులు ...నియంత్రణ లేని ఇంజనీరింగ్ అధికారులు

పట్టణాలలో వివిధ నిధుల ద్వారా చేపట్టే అభివృద్ధి పనులు సీసీ,బీటీ రోడ్లు, మురుగు కాలువలు, కల్వర్టుల నిర్మాణంలో నాణ్యత లోపించి వేసిన రోడ్లు ఒకటి రెండేండ్ల లోపే గుంతలమయంగా మారి కంకరతేలుతుంది. ఇంజనీరింగ్ అధికారులు పర్సంటేజీలపై చూపుతున్న శ్రద్ధ పనుల నాణ్యతలో చూపడం లేదనే విమర్శలు ప్రతి మున్సిపాలిటీలో బహిరంగంగా వినిపిస్తున్నాయి.

రెవెన్యూ విభాగం,మున్సిపాలిటీల ప్రధాన ఆదాయం

ఇంటిపన్ను,నల్లా బిల్లుల వసూలు ఇంటినెంబర్ జారీలో రెవెన్యూ అధికారుల చేతివాటంతో ఇంటి పన్ను తక్కువ వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పరిస్థితి నెలకొంది. ఆన్‌లైన్‌లో ఆశించిన మేర గృహాలను నమోదు చేయకుండా టాక్స్‌లను వసూలు చేసి తమ జేబులలో వేసుకుంటున్నారు. రాష్టంలోని చాలా మున్సిపాల్టీలలో అకౌంట్స్ విభాగంలో చైర్మెన్, కమిషనర్ల ఒత్తిడిలతో ఫైల్స్ లేకున్నా చెక్కులు డ్రా చేసుకుంటున్నారు. ఇవన్ని అడిట్‌లో కనిపించకుండా మ్యానేజ్ చేస్తూ ఆదాయానికి గండి కొడుతున్నారు. వీటిపై కొత్త ప్రభుత్వం స్పందించి మున్సిపల్ వ్యవస్థను గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులను గౌరవించేది ఒక కాంగ్రెస్ ప్రభుత్వమే

- ఆరు గ్యారెంటీల అమలులో అధికారులు భాగస్వామ్యం కావాలి
- జిల్లా అభివృద్ధికి సీఎంతో మాట్లాడి నిధులు మంజూరు చేస్తా
- రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- చప్పట్లతో మంత్రికి స్వాగతం పలికిన అధికారులు, ఉద్యోగులు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అధికారులను గౌరవించేది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరు గ్యారంటీల అమలులో అధికారులు భాగస్వామ్యం కావాలని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చి ఆయన జిల్లా కలెక్టరేట్ లో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జిల్లా శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ తో కలిసి జిల్లా అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని పలు శాఖలకు సంబంధించిన పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ తోపాటు జిల్లా అధికారులు, ఉద్యోగులుచప్పట్లతో స్వాగతం పలికారు. సమీక్ష సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ..

ఆరోగ్యం సహకరించకున్నా నల్గొండ మీద ప్రేమతో వచ్చా. అధికారులు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అధికారులు నిష్పక్షపాతంగా పనిచేయాలని సూచించారు.50 వేల పైచిలుకు కోట్లు ఖర్చు చేసిన మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు తాగునీళ్లు ఇవ్వకపోవడం అత్యంత బాధాకరమైన విషయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద పేదలకు చాలా నమ్మకం, ఆశలు ఉన్నాయి. వారి ఆశల్ని మనమందరం కలిసి నిలబెట్టాలి.

ఏ గ్రామానికి పోయినా ప్రజలు మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు.. వచ్చిన అవి కల్తీగా ఉంటున్నాయని ఫిర్యాదులు చేస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా కరెంట్ సమస్యలు ఉన్నాయని రైతులు ఫిర్యాదులు చేస్తున్నారు. పవర్ కు సంబంధించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి తో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తా.అధికారులంతా స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి సమావేశం నిర్వహించి మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్యలు తీర్చాలని ఆదేశించారు.

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో నీటి కల్తీ పై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గత పాలకుల్లాగా మేం మిమ్మల్ని ఇబ్బందులు పెట్టే పాలకులం కాదని తెలిపారు.

జిల్లాలో విద్యుత్ సమస్యలు ఉండకూడదు...

సబ్ స్టేషన్ల ఏర్పాటు, విస్తరణ కోసం టెండర్లు పిలిచి పనులు చేయకపోవడం పట్ల అధికారులని వివరణ కోరిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కరెంట్ షాక్ తో మరణించిన 32 మందికి కంపెన్సేషన్ ఇప్పటికి ఇవ్వకపోవడం బాధాకరం..వెంటనే చర్యలు చేపట్టి వారికి కంపెన్సేషన్ ఇవ్వాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్యలు తీర్చేందుకు కావాల్సిన నిధుల వివరాలు ఇస్తే సీఎం తో మాట్లాడి నిధులు మంజూరి చేపిస్తానని అన్నారు.

సివిల్ సప్లయిస్..

సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ పేదల సమస్యలు తీర్చే శాఖ. ఎక్కడ డీలర్ల ఖాళీలు ఉండకూడదని పేర్కొన్నారు. అధికారులు ఏదైనా సమస్య ఉంటే నన్ను నేరుగా కలిసి చెప్పాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, జెడ్పీచైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్, తుంగతుర్తి, నాగార్జునసాగర్, దేవరకొండ, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేల్, కుందూరు జయవీర్ రెడ్డి,బాలూ నాయక్, బత్తుల లక్ష్మా రెడ్డి, జిల్లా కలెక్టర్ అర్వి కర్ణన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఇంజనీరింగ్ శాఖల ఇంజనీర్ ఇన్ చీఫ్‌లు, ఎస్ఈలు, ఈఈలు, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



ఈనెల 20న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భూదాన్ పోచంపల్లి పర్యటన సందర్భంగా సోమవారం మున్సిపల్ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో చేపడుతున్న ఏర్పాట్లను రాచకొండ సీపీ సుధీర్ బాబు,కలెక్టర్ హనుమంతు కె.జెండగె పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి పర్యటన సభా వేదిక, చేనేత స్టాల్, చేనేత యూనిట్ పనులను పరిశీలించారు. భుదాన ఉద్యమానికి నాంది పలికి చేనేత వస్త్రాలకు ప్రపంచ ఖ్యాతిగాడించిన పోచంపల్లి పర్యటనలో భాగంగా భూదాన ఉద్యమానికి స్మృతి చిహ్నమైన భూదాన గంగోత్రిని ప్రథమ భూదాత వెదిరే రామచంద్రారెడ్డి, భూదాన ఉద్యమకర్త వినోబాభావే కాంస్య విగ్రహాలను, భూదాన యజ్ఞ స్తూపాలను పరిశీలించారు. అనంతరం రాష్ట్రపతి హెలిప్యాడ్ కోసం పోలీస్ స్టేషన్ సమీపంలోని స్థలాన్ని పరిశీలించారు. హెలిప్యాడ్ కు అనుకూలంగా ఉన్న ప్రదేశాన్ని హెలికాప్టర్ ద్వారా ట్రయల్ రన్ నిర్వహించారు. భద్రత ఏర్పాట్లను అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడి విద్యాసాగర్, తహసీల్దార్, వీరబాయి, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి రెడ్డి నరసింహారెడ్డి, ఆర్ ఐ వెంకట్ రెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ రాజేష్, చౌటుప్పల్ ఏసీపీ విక్రం రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

నూలుపై సబ్సిడీని యథావిధిగా కొనసాగించాలి

- చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు



నవతెలంగాణ-గుండాల

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్ర పథకం (చేనేత నూలు పై 40శాతం సబ్సిడీ)నీ కొత్త ప్రభుత్వం కూడా యథావిధిగా కొనసాగించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో నిర్వహించినచేనేత కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరిగిన నూలు,రంగులు,రసాయనాల ధరతో ఇబ్బందులు పడుతున్న చేనేత కార్మికులకు ఉపశమనం కలిగించే విధంగా,గత ప్రభుత్వం నూలు కొనుగోలుపై 40 శాతం సబ్సిడీ,చేనేత మిత్ర పథకం పేరుతో ప్రారంభించినప్పటికి నూలు కొనుగోలు చేసి,నలభై రోజులకు బిల్లులు చేనేత జౌళి శాఖ కార్యాలయంలో ఇచ్చిన రెండు,మూడు నెలలకు సబ్సిడీ డబ్బులు కార్మికుల ఖాతాలో జమ అయ్యేవని అన్నారు. ఈ పథకంలో అనేక ఇబ్బందులు ఉన్నాయని,చేనేత కార్మికుల ఆందోళన మేరకు గత ప్రభుత్వం నిబంధనలు సవరించి మొగ్గం నేస్తు,జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికుని ఖాతాలో నేరుగా 2 వేల రూపాయలు,అనుబంధ కార్మికులకు వెయ్యి రూపాయల చొప్పున సబ్సిడీ జమచేసిందని కాని ఎన్నికల కోడ్ పేరుతో అక్టోబర్ నెలనుండి ఈ పథకం నిలిచిపోయిందని తెలిపారు. ఈ పథకాన్ని కొనసాగిస్తూ ప్రతినెల కార్మికుల ఖాతాల్లో సబ్సిడీ జమ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జెల్ల నాందేవ్ చేనేత నాయకులు చితకింది సోమరాజు,వడ్డేపల్లి లక్ష్మణ్,జెల్ల సత్యనారాయణ, జెల్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



రాయగిరిలో రీజినల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్చాలని వినతి

నవ తెలంగాణ- భువనగిరిరూరల్

రెండెండ్లుగా రీజినల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్పు కోసం పోరాటం చేస్తున్న రీజినల్ రింగ్ రోడ్ రైతులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రాఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని నల్లగొండలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీ రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే చాలా సార్లు భూములు కోల్పోయిన రాయగిరి రైతులను రీజినల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్చి నిరుపేద రైతులను ఆదుకుంటామని నిర్దిష్ట హామీ ఇచ్చినట్లు తెలిపారు. కోమటిరెడ్డి ట్రిబులర్ అలైన్‌మెంట్ మారుస్తామనగానే రైతులు ఆనందం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ రింగ్ రోడ్ బాధిత రైతు నాయకులు తంగళ్లపల్లి రవికుమార్ , పల్లెర్ల యాదగిరి, పాండు యాదవ్ , రాయగిరి, తొక్కపురం, ఎర్రంబల్లి గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో మంత్రి కోమటిరెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం



చౌటుప్పల్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఘనస్వాగతం

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి సోమవారం మొట్టమొదటిసారి నల్లగొండకు వెళ్తున్న సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మంత్రికి మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమాప్రేమ్‌చందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్, బ్లాక్, మండల అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, నాయకులు పబ్బు రాజుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేశ్‌గౌడ్, సందగల్ల సతీశ్‌గౌడ్, సుర్కంటి వెంకట్‌రెడ్డి, అంతటి బాలరాజుగౌడ్, కామిశెట్టి భాస్కర్, అర్థ వెంకట్‌రెడ్డి, ఢిల్లీ చంద్రకళ, అబ్బాస్ బేగం, చెరుకు లింగస్వామిగౌడ్ పాల్గొన్నారు.

'నా చావుకు కారణం మా నాన్న'

- ఆన్‌లైన్ గేమ్‌లో లక్షలు పోడగొట్టుకున్న వ్యక్తి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ఆన్‌లైన్ గేములాడి సుమారు రూ. 10 లక్షలకు పైగా పోగొట్టుకొని నా చావుకు కారణం తన తండ్రి అంటూ ఒక వ్యక్తి సెల్ఫీ వీడియోతీసి విడుదల చేసిన ఘటన సోమవారం మండలంలోని బండసోమారం గ్రామంలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే...బండ సోమవారం గ్రామానికి చెందిన చెరుకూరి ప్రసాద్‌కు అతని తండ్రి ఇటీవల భూమిని అమ్మగా రూ.40 లక్షలు రాగా ఇచ్చాడు. అందులో కొంత డబ్బుతో ప్లాటు కొనుగోలు చేశాడు. సుమారు రూ.20 లక్షలు రెండు మూడు నెలల నుంచి తన దగ్గర ఉండడంతో ఆన్‌లైన్ గేమ్‌కు అలవాటు పడి పోగొట్టుకున్నాడు. ఈ డబ్బులను కోళ్లఫారం పెట్టడానికి వ్యవసాయ భూమిలో తన తండ్రిని పర్మిషన్ అడిగితే ఒప్పుకోకపోవడంతోనే ఆన్‌లైన్ గేమ్‌కు అలవాటు పడి డబ్బులు పోగొట్టుకున్నట్టు సెల్ఫీ వీడియోలో పేర్కొన్నాడు. ఆ వ్యక్తి ఆదివారం ఉదయం సెల్ఫీ వీడియో తీసి బండి తీసుకొని వెళ్లి సోమవారం వరకు తిరిగి రాలేదు. నేను చనిపోయిన తర్వాత నా భార్య పిల్లలను సరిగ్గా చూసుకోవాలని బాధితుడు వీడియోలో కన్నీరు మున్నీరయ్యాడు. వలిగొండ మండలం సుంకిశాల గ్రామం వద్ద బాధితుని సెల్‌ఫోన్ సిగ్నల్స్ చూపిస్తున్నది. ఇప్పటివరకు చుట్టుపక్కల ఎక్కడ వెతికినా అతని ఆచూకీ లభించలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అభివృద్ధికి సహకరించాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)



కుల మతాలు రాజకీయాలకు అతీతంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన అదన భవనాన్ని, ముదిరాజ్ సంఘం, రజక సంఘం, పద్మశాలి సంఘం భవనాలను ఆయన ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. స్థానిక సర్పంచ్ జన్నాయికోడి నగేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు మండలంలోని పలు సమస్యలను ప్రజల అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ నరేందర్ గుప్తా వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి ఉప సర్పంచ్ దొంతర బోయిన నవ్య భాస్కర్, డాక్టర్ విలియం కేరి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు రజక సంఘం అధ్యక్షులు వెల్మకన్న సత్యనారాయణ, పద్మ శాలి సంఘం మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్ ,గ్రామ శాఖ అధ్యక్షులు నోముల యాదగిరి పాల్గొన్నారు.

మండలకార్యకర్తల ప్రజలకు రుణపడి ఉంటాలి

అసెంబ్లీ ఎన్నికలలో తనను ఎమ్మెల్యేగా గెలిపించుట కోసం పాటుపడ్డ మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రతీ కార్యకర్తకు, తనపై నమ్మకంతో ఓట్లు వేసి మండలంలో 5 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించిన మండల ప్రజలకు రుణపడి ఉంటానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు ఎమ్మెల్యేగా గెలిచి తొలిసారిగా మండలానికి విచ్చేసిన బీర్ల ఐలయ్యకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మండల ప్రజలు మంగళ హారతులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో అనంతరం మండల కేంద్రంలోని జె ఏ ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడుతూ నిరంతరం అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి ,మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడి,మండల ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు , ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య ,ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ కె. నరేందర్ గుప్తా ,వైస్ ఎంపీపీ భాష బోయిన పద్మ పాపయ్య, పీఏసీఎస్ చైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వైస్ చైర్మెన్ జహంగీర్ సర్పంచులు జన్నాయి కోడె నగేష్, మామిడి లలిత మోహన్ రెడ్డి, ఎర్ర గీత, దయ్యాల రాజు, జామ యాదయ్య, కొమురెల్లి రాంరెడ్డి ఎంపీటీసీలు మరియాల వెంకటేశ్వర్లు, సోలిపురం మల్లారెడ్డి , పీఏసీఎస్ డైరెక్టర్లు, మండల నాయకులు తొర్ర విష్ణు, పరకాల అంజయ్య, పంజాల నరసయ్య, నాగం లక్ష్మారెడ్డి, పోతగాని మల్లేశం మహేష్, కిరణ్ పాల్గొన్నారు.

సొంత నిధులతో మాజీ జెడ్పీటీసీ రోడ్డుకు మరమ్మతులు

నవతెలంగాణ-వేములపల్లి



అస్తవ్యస్తంగా ఉన్న రహదారి వల్ల రాకపోకలకు ప్రజలుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ జెడ్పిటిసి ఇరుగుదిండ్ల పద్మ గోవిందు సోమవారం తమ సొంత నిధులతో వేములపల్లి నుండి తిమ్మారెడ్డి గూడెం ,ఇసుక బాయ్ గూడెం, తోపుచెర్ల గ్రామాలకు పోయేరహదారి మరమత్తులను చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఇరుగుదిండ్ల పద్మా గోవిందు మాట్లాడుతూ గత పాలకులకు ఎన్నోమార్లు రహదారి మరమ్మత్తులు చేపట్టాలని విన్నవించినప్పటికీ కాలయాపన చేశారన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు నిధులు వెచ్చించి మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న రహదారి వల్ల ఎంతోమంది ప్రమాదాల బారిన పడ్డారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు తిమ్మారెడ్డి గూడెం, ఇసుక బావి గూడెం, తోపుచర్ల గ్రామాలకు శాశ్వతంగా రహదారి నిర్మించి ప్రమాదాలు నివారించాలని, వేములపల్లి ఎస్ఎస్సి కాలువ వద్ద అండర్ పాస్, బ్రిడ్జి నిర్మించాలని కోరారు.

ఓటర్ల జాబితా నమోదుపై శిక్షణ

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, బీఎల్ఓ యాప్ వంటి విషయాలపై సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారము , ఎన్నికల సంఘ నియమావళిని అనుసరించి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. ప్రతి BLO ఫామ్ 6,7,8 లకు సంబంధించిన ఓటర్ల నమోదు పై అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని ఓటర్ల జాబితాను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, జనార్ధన్, గోవర్ధన్ రెడ్డి, సిబ్బంది నిర్మల, ఆర్ఐ మహేందర్ రెడ్డి, స్పందన, ఫాతిమా, సూపర్వైజర్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు గాయాలు

నవతెలంగాణ-మోతె

మండల పరిధిలోని రాఘవపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న విద్యార్థిని ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కరివేపాకు తీసుకురామని పంపడంతో తీవ్ర గాయాలైన సంఘటన రాఘవపురం గ్రామం లో సోమవారం చోటు చేసుకుంది. బూడిద భాను కౌశిక్ ను కరివేపాకు తీసుకు రమ్మని పంపడంతో చెట్టు ఎక్కే క్రమంలో కాలుజారి కింద పడటంతో తలకు తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తల్లిదండ్రులు తెలుపుతున్నారు .బాలుని కరేపాకు పంపిన పాఠశాల ఉపాధ్యాయుడు నిమ్మల శ్రీనివాస్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను తండ్రి బూడిద లింగయ్య కోరుతున్నారు. లేనియెడల విద్యార్థి సంఘాలను రాజకీయ నాయకుల తోపాటు పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.



సీనియర్ నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సూర్యాపేట

కిడ్నీ సంబంధిత వ్యాధితో మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, 22 వ వార్డుకు చెందిన సిగ సత్యంను సోమవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి పరామర్శించారు.అత్యవసర విభాగంలో చికిత్సపొందుతున్న సత్యం ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి త్వరలోనే సత్యం పూర్తి ఆరోగ్యవంతుడిగా తిరిగి వస్తాడని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్ భరత్, ఎంపీపీ నెమ్మాదిభిక్షం, మద్ది శ్రీనివాస్‌యాదవ్, మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ మురళీధర్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ కోటా చలం పాల్గొన్నారు.



ఎంపీపీ అవినీతిపై చర్యలు తీసుకోవాలి వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎంపీపీ కవితారెడ్డి చేసిన అవినీతిపై విచారణ చేపట్టాలని కోరుతూ జెడ్పీటీసీ, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు కలెక్టర్ వెంకట్రావుకు ఆయన కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించిన తారకరామా కాంప్లెక్స్‌కు సంబంధించిన కిరాయిలు అక్రమంగా ప్రతినెలా ఎంపీపీ అక్రమబిల్లులు పెట్టి వసూలు చేస్తున్నారని, అంతేగాక పాత మండల పరిషత్ కార్యాలయంలో అనుమతులు లేకుండా అక్రమంగా దుకాణాలను నిర్మించి ఆ దుకాణాలను కిరాయికి ఇచ్చి మండల పరిషత్ నామమాత్రపు కిరాయి చెల్లించి ఎంపీపీ మాత్రం ఒక్కొక్కరి దగ్గర నుండి సుమారు రూ.15 వేల నుండి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే మండల పరిషత్ కు సంబంధించిన జనరల్‌ఫండ్ నుండి ప్రతినెల సుమారు రూ.40 వేల నుండి రూ.60 వేల వరకు దొంగ బిల్లులు పెట్టి సొంతానికి వారి ఇష్టారాజ్యంగా వాడుకున్నారని ఆరోపించారు.జనరల్ ఫండ్ కింద మంజూరైన నిధులను కూడా ఎంపీపీ తన అనుచరులకు కట్టబెట్టారని ఆరోపించారు.మండల పరిషత్‌కు మంజూరైన నిధులను ఎంపీటీసీలకు ఇవ్వాల్సి ఉండగా ఎంపీపీ అందుకు విరుద్ధంగా తన అనుకూలమైన సర్పంచులకు కేటాయించి పెద్ద మొత్తంలో కమీషన్లు దండుకున్నారని ఆరోపిస్తున్నారు.నాలుగున్నరేండ్లలో ఎంపీటీసీల పదవి కాలంలో రూ.4 లక్షలు తప్ప నిధులు మంజూరు కాలేదన్నారు. మండల పరిషత్ నిధులపై ప్రత్యేక అధికారులచే విచారణ జరిపించాలని కోరారు.ఒక అధికారిని నియమించి మండల ప్రజాపరిషత్ నిధులను కాపాడాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో జెడ్పీటీసీ కృష్ణకుమారిశేషు, వైస్ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, సర్పంచులు అలివేలు మంగమ్మ, ఎంపీటీసీలు క్రాంతికుమార్, లిక్కి గురవమ్మ, సౌజన్య, వరప్రసాద్‌రెడ్డి, వెంకటాచారి తదితరులు ఉన్నారు.



ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కార దిశగా చర్యలు

- ప్రజావాణికి హాజరుకానీ అధికారులు
- సిబ్బందిపై చర్యలు
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మండల స్థాయిలో ఏర్పాటు చేసే ప్రజావాణి లో అందించే ప్రజా అర్జీలు ఎక్కువగా అక్కడే పరిష్కరించబడాలని కలెక్టర్ యస్. వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్.ప్రియాంక, ఏ.వెంకటరెడ్డిలతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై మండల స్థాయిలో అందచేసిన అర్జీలు ఎక్కువగా అక్కడే పరిష్కరించబడాలని, అలాగే ప్రజావాణి ఫోల్డర్‌లో సత్వరమే నమోదుచేయలని సూచించారు.జిల్లాలోని మీ సేవాకేంద్రాలలో ధరలపట్టిక ఉండాలని, అధిక వసూళ్లపై ఫిర్యాదులు అందుతున్నాయని సంబంధిత అధికారి కి చర్యలకు ఆదేశించారు.ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం కొరకు ఆరుగురు సీనియర్ అధికారులను నియమించామన్నారు.వారి సమక్షంలో అర్జీలు పరిశీలన తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రజావాణికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఆదిశగా జిల్లా స్థాయిలో అందిన అర్జీలను సత్వరం పరిశీలన చేసి పరిష్కరించాలని ఆదేశించారు. మండలాల్లో జరిగే ప్రజావాణికి అధికారులు ఎక్కువగా హాజరు కావడం లేదన్నారు.అట్టివారిపై చర్యలతో పాటు సంబంధిత శాఖల అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని, అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఇప్పటివరకు 1426 ఇనిస్ట్యూట్స్ తనిఖీలు చేపట్టామని, త్వరలో కళాశాలలు, వసతి గృహాలు, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాలు, రేషన్ షాపులలో తనిఖీలు ఉంటాయని పేర్కొన్నారు.త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రివ్యూ ఉన్నందున జిల్లా అధికారులు సంక్షేమ పథకాల నివేదికలను సత్వరమే సీపీఓకు అందచేయాలని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూశాఖకు సంబంధించి 29 , ఇతర శాఖలకు సంబంధించి 20 మొత్తం 49 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు..అనంతరం టీఎన్‌జీఓ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె జానిమియా, కార్యదర్శి దున్నశ్యామ్, కమిటీ సభ్యులు ఇటీవల జిల్లాలో జరిగిన సాధారణ ఎన్నికలు సజావుగా నిర్వహించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకటరెడ్డిలను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీఈఓ సురేష్, డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్, డీఏఓ రామారావునాయక్, డీపీఓ యాదయ్య, డీఈఓ అశోక్, సీపీఓ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, సిబ్బంది అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) సీనియర్‌నాయకుని మృతి

నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, గీతకార్మిక సంఘం డివిజన్ మాజీ అధ్యక్షులు నారగానినారాయణ(74)సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.నారాయణ మృతికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,జిల్లా కమిటీసభ్యులు దేవరం వెంకటరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.ఆయన భౌతికాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ తుదిశ్వాస విడిచేవరకు పార్టీకి అంకితమై పనిచేశారని కొనియాడారు.పలు నిర్బంధాలను ఎదుర్కొని పార్టీ పురోభివృద్ధి కోసం పని చేశారని తెలిపారు.కూలీల వేతనాల పెంపు కోసం, వ్యవసాయకార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని చెప్పారు.ఆయన మృతి పార్టీ ప్రజాసంఘాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.నారాయణ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు.మృతునికి భార్య, నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కిన్నెర వెంకన్న,కోదాటి రామచంద్రు,గడ్డంవెంకన్న, దేవరం శ్యామ్‌సుందర్‌రెడ్డి, గడ్డంవినోద్, దేవరం శ్రీనివాస్‌రెడ్డి, వుప్పల పిచ్చమ్మ పాల్గొన్నారు.

మునగాలలో ఆటో కార్మికుల నిరసన

నవతెలంగాణ-మునగాల

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం పట్ల ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం ఆటో కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వం తీ సుకు వచ్చిన మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పథకం కొనసాగింపుపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.ఆటో కార్మికుల నిరసనకు మద్దతుగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు కందిబండ సత్యనారాయణ, సీపీఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్,సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, జర్నలిస్టు యూనియన్ నాయకులు సీహెచ్.సీతారాం సంఘీభావం తెలిపారు.అనంతరం తహసీల్దార్ ఆంజనేయులుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్‌జానిమియా, ఉపాధ్యక్షుడు మేడిపల్లి సతీష్, కోశాధికారి గంధం నారాయణ, పలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు.



మా డబ్బులు మాకు ఇప్పించాలని ధర్నా

నవతెలంగాణ-తిరుమలగిరి



దళితబంధు పథకంలో అన్యాయం జరిగిందంటూ మా డబ్బులు మాకు ఇప్పించండి అంటూ తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామానికి చెందిన12 దళిత కుటుంబాలు తిరుమలగిరి మండల కేంద్రంలోని సంబంధిత ఏజెన్సీ షాప్ ముందు బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితబంధులో మాకు అన్యాయం జరిగిందని, వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలన్నారు.ఈ పథకంలో తమకు రూ.9,90,000 మంజూరు కాగా, జీఎస్టీ పేరిట డబ్బులు కాజేసిన ఏజెన్సీదారుడు రూ.7.30లక్షలుమాత్రమే ఇచ్చి 12 మంది దళితుల కుటుంబాలను మోసం చేశారని చెప్పారు.తాము గొర్రెల యూనిట్‌కు దరఖాస్తు చేసుకున్నామని దానిని మార్చి కిరాణా షాపుతో ఏజెన్సీదారుడే మార్చారని చెప్పారు. మాకు రావాల్సిన మొత్తం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని ఉన్నతాధికారులు స్పందించి మమ్మల్ని మోసం చేసిన షాపు యజమానిపై చర్యలు తీసుకొని డబ్బులను తిరిగి ఇప్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత మహిళలు కోకా సరిత, కోక మున్ని, చెరుకు మరియమ్మ, రేణుక ,నాగలక్ష్మి శిరీష మాధవి యాదమ్మ, పద్మ, మల్లమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఉత్తర్వులను ధిక్కరించిన తహసీల్దార్

- ఇష్టానుసారంగా ఇసుకకు అనుమతులు
- అనుమతి ఒకచోట..దిగుమతి మరొకచోట

నవతెలంగాణ-నాగారం

కలెక్టర్ ఆదేశాలను ఖాతరు చేయకుండా నాగారం మండలపరిధిలోని పేరబోయినగూడెం నుండి ఇసుక రవాణాకు తహసీల్దార్ బ్రహ్మయ్య తనకు ఇష్టం వచ్చినవారికి ముడుపులు తీసుకొని అనుమతులు ఇసుక ఇస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నూతన తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి కొద్ది రోజులు కావడంతో ప్రభుత్వ భవనాల కట్టడాల పేరుతో మామూలు తీసుకొని సమయం ఐదు గంటలు దాటి అర్ధరాత్రి తర్వాత కూడా ఇసుక రవాణా చేస్తున్నారని పలువురు పేర్కొన్నారు.వాహనాలకు రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేటు, ఇన్సూరెన్స్ ధ్రువపత్రాలు లేకుండా డ్రైవింగ్ లైసెన్సు లేని డ్రైవర్లతో ఇసుక రవాణా చేస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. అక్రమ ఇసుక రవాణా చేయడమే కాకుండా అతివేగంతో ఇస్కాసులు దూసుకెళ్తున్నారని ప్రజలు తమగోడును వినిపిస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.





'సైబర్‌నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి'

నవతెలంగాణ-తుంగతుర్తి

సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ పూర్తి అవగాహన కలిగిఉండాలని ఎస్ఐ ప్రవీణ్ కుమార్,షీ టీం ఏఎస్ఐ పాండునాయక్ అన్నారు.సోమవారం ఎస్పీ రాహుల్‌హెగ్డే,షీ టీం ఇన్‌చార్జి,సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఈ మేరకు పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్,మహిళల భద్రత రక్షణ,100 డయల్ గురించి,సోషల్ మీడియా,ఓటీపీ ఫ్రాడ్స్,సైబర్‌నేరాల గురించి,టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి,చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆట పాటల ద్వారా విద్యార్థినులకు అవగాహన కల్పించామన్నారు.ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు చేసేవారు కొత్త వ్యక్తుల మాటలు నమ్మరాదని,తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదన్నారు.బహుమతులు వచ్చాయని,లాటరీ తగిలిందని,లోన్లు ఇస్తామని,ఇతరత్రా ఆశ చూపి ఆన్లైన్ ద్వారా డబ్బులకు ఎరవేస్తారని అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించరాదని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్రవంతి,షీ టీం హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి,పోలీస్ సిబ్బంది, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య, చారి,నాగార్జున,కృష్ణ,విద్యార్థినులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం..?

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్ల సంఖ్యాబలం పెరగడంతో మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టడానికి నాయకులు పావులు కదుపుతున్నారు. మున్సిపాలిటీలో 35 మంది వార్డు సభ్యులు ఉన్నారు. కాంగ్రెస్‌కు 20 మందికి పైగా కౌన్సిలర్లు ఉన్నారు. ఇంకా కొందరు కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధంగా ఉన్నారు. దీంతో మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది. ఎన్నికల ముందు వరకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వొద్దంటూనే అనంతరం మరలా ఆయనతోనే జతకట్టడం, తిరగడంతో మాట తప్పారు.దీంతో కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కచ్చితంగా అవిశ్వాసం ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే మున్సిపల్ చైర్‌పర్సన్‌గా సామినేని ప్రమీల, వైస్‌చైర్మన్‌గా కందుల కోటేశ్వరరావు పేర్లు వినిపిస్తున్నాయి.అవిశ్వాసంపై వార్డు కౌన్సిలర్లు త్వరలోనే కలెక్టర్‌ను కలవనున్నట్టు సమాచారం. అవిశ్వాసం జరుగుతున్న ప్రచారం నిజమవుతుందా వేచిచూడాలి.

నైట్‌హాల్ట్ బస్‌సర్వీస్‌ను పునరుద్ధరించాలని వినతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

అన్నారం - సూర్యాపేట నైట్‌హాల్ట్ బస్ సర్వీస్‌ను పునరుద్ధరించాలని మిర్యాలగూడ డిపో మేనేజర్‌కు వంగాలనవీన్, గుర్రం వెంకట్‌రెడ్డి సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నారం - సూర్యాపేట రూట్‌లో కోవిడ్-19 వ్యాప్తికి ముందు గతంలో మూడు సర్వీస్‌లు 8 ట్రిప్పులు నడిచేవని, కరోనా తర్వాత సర్వీసులను నిలిపివేశారని, ప్రభుత్వం ఇప్పుడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సర్వీసు అందించడంతో మరలా బస్సులను పునరుద్ధరించాలని నేడు మిర్యాలగూడ డీఎంకు అన్నారం, దాచారం, ముకుందాపురం, సోమవారం గ్రామ పంచాయతీల తరపున వినతిపత్రాలు అందజేశామన్నారు.



తిరుమలగిరికి చేరిన అయోధ్య శ్రీరాముని తలంబ్రాలు

నవతెలంగాణ-తిరుమలగిరి

అయోధ్యలో రామ మందిర నిర్మాణంలో భాగంగా శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠాపన, విశిష్టపూజలు అందుకున్న శ్రీ రాముని తలంబ్రాలు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా నుండి తిరుమలగిరి మండలకేంద్రానికి ఆదివారం రాత్రి చేరుకున్నాయి.వాటిని తిరుమలగిరి క్రాస్ రోడ్డు నుండి తిరుమలగిరి పాత గ్రామంలోని శివాలయంలోకి శోభాయాత్ర ద్వారా చేర్చారు.ఈ సందర్భంగా స్థానిక విశ్వహిందూ పరిషత్ నాయకులు స్థానిక రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం నాయకులు, హనుమాన్ చాలిసా భక్తమండలి, హిందూ వాహిని,స్థానిక ఆర్యవైశ్య సంఘం మహిళాసంఘం నాయకులు, భారతి అన్న జనతా పార్టీ నాయకులు, అయ్యప్పస్వాములు, శివయ్య స్వాములు తదితరులు ఘనంగా స్వాగతం పలికి శోభాయాత్ర ద్వారా శివాలయం దాకా ఊరేగింపు నిర్వహించారు.వాటిని జనవరి ఒకటో తేదీ నుండి తిరుమలగిరి మండలవ్యాప్తంగా ప్రతి ఇంటికి చేర్చేవిధంగా కార్యాచరణ చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

క్రాంతినికేతన్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

కాంత్రినికేతన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదివేల రూపాయల విలువగల ఐఐటీ, నీట్ పుస్తకాలను కళాశాల లైబ్రరీకి క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, పెంచికలదిన్న మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ పంపిణీ చేశారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సైతం అత్యున్నతమైన చదువులు చదివేందుకు ఉపయోగపడే ఐఐటి, జేఈఈ,నీట్ లాంటి పోటీ పరీక్షలకు హాజరై విజయం సాధించే విద్యార్థులు ఉన్నారన్నారు.లైబ్రరీలో అందుబాటులో ఉంచితే విద్యార్థులు ఎవరైనా వాటిని వినియోగించుకోవడానికి వీలవుతుందన్న ఉద్దేశంతో కళాశాల అధ్యాపకులు అడిగిన మేరకు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌కు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొప్పు రామకృష్ణగౌడ్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వినతి

నవతెలంగాణ-చింతలపాలెం

మిచాంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరుతూ పలువురు రైతులు కలెక్టర్ వెంకట్రావ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోర్తాల నాగిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ తుపాన్ వల్ల మిర్చిపంటలు బాగా దెబ్బతిన్నాయన్నారు. మిర్చి రైతులు ఇప్పటికే ఎకరానికి రూ.లక్షన్నర నుండి రూ.2లక్షలవరకు పెట్టుబడి పెట్టారన్నారు.తీరా పంట చేతికి వచ్చే సమయానికి పంట మొత్తం నేల పాలైపోయిందని, చింతలపాలెం, మేళ్లచెర్వు మండలాల మిర్చి రైతులను ఆదుకోవాలని కోరారు.మిరప పంట నష్టం ఫొటోలు, వీడియోలను కలెక్టర్‌కు చూపించారు. స్పందించిన కలెక్టర్ ఒకటి, రెండు రోజుల్లో పరిస్థితి పంట నష్టం ఏ మేరకు జరిగిందో సర్వే చేస్తామని, రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.వినతిపత్రం అందజేసిన వారిలో మోర్తాల వెంకటరెడ్డి, సైదిరెడ్డి, శ్రీను తదితరులు ఉన్నారు.

ఆర్పీల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్‌నారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్



వివిధ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆర్పీల (రిసోర్స్‌పర్సన్)సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్‌నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్‌నాయక్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆర్పీలు 12 ఏండ్లుగా కనీసవేతనం లేకుండా రూ.4 వేలతో వెట్టి చేస్తున్నారని, వారికి నెలకు కనీసవేతనం రూ.25 వేలివ్వాలని డిమాండ్ చేశారు.మున్సిపాలిటీ అమలు చేస్తున్న 38 రకాల పనులను ప్రజలోకి తీసుకెళ్లి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నారని తెలిపారు. ఉదయం నుండి రాత్రి 10 గంటల వరకు పని చేస్తున్న సమయంలో ఆకస్మికంగా చనిపోయిన ఆర్పీలకు ప్రభుత్వం అంత్యక్రియల కోసం రూ.10వేలు చెల్లించాలని కోరారు.పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించి కనీసవేతనాన్ని అమలు చేసేంతవరకు తమ సంఘం ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సీఐటీయూ టౌన్ కార్యదర్శి ఎం.ముత్యాలు, యూనియన్ అధ్యక్షురాలు ప్రమీల,కార్యదర్శి రాజ్యలక్ష్మి,ఉపాధ్యక్షురాలు స్వాతి, కోశాధికారి సత్యకుమారి, దేవి ,అనిత,లలిత, సీతా, రాణి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకున్న మున్సిపల్ మాజీ చైర్మెన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎనిమిదో వార్డు గోవిందపురంకాలనీకి చెందిన వీసం నర్సింహారావు ఇటీవల మరణించారు. ఆయన కుటుంబాన్ని మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ సందర్శించి రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు.అంతేగాకుండా ఆయన కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటానని తెలిపారు .పట్టణంలో పార్టీలకతీతంగా ఏ వ్యక్తి ఆపదలో ఉన్నా అనారోగ్యంతో గాని మరో విధంగానైనా మరణించితే అటువంటి పేద కుటుంబాలను తన శక్తి వంచన మేరకు ఆదుకుంటున్న శ్రీనివాస్‌గౌడ్ దానగుణాన్ని పలువురు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వి.పుల్లయ్య, పాశం కోటమ్మ, బెంజిమెన్, పున్నయ్య, వేణు ,తేజావత్ రవినాయక్, సైదులునాయక్, రాములు, వెంకటేశ్వర్లు, అరుణ్, కిషోర్,నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
మంగళవారం | డిసెంబర్ 19, 2023 | www.navatelangana.com

కోమటిరెడ్డి విజయోత్సవ ర్యాలీలో.. కుంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



నల్గొండ పట్టణ కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజయోత్సవ ర్యాలీలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయోత్సవ ర్యాలీలో కాంగ్రెస్ కుటుంబ సభ్యులు చూపిన అభిమానం ఎనలేనిదని అన్నారు.

తిమ్మాపురంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని బిఎన్ తిమ్మాపురం గ్రామంలో మోహన్ గురుస్వామి ఆధ్వర్యంలో 18వ సారి అయ్యప్ప మాల ధరించిన సందర్భంగా రావుల నాగరాజు గురుస్వామి ఇంటివద్ద మహపడి పూజ , పల్లె మహేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రాచర్ల రమేష్, రాంపల్లి చంద్రం మచ్చ నర్సింహ జిన్న నర్సింహ ఎడ్ల కొండల్ రెడ్డి,రానా పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన కోసం వెంటనే నిధుల కేటాయించాలి

- ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలి
- ఎండి.జహంగీర్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి డిమాండ్

నవతెలంగాణ-వలిగొండ



నూతన ప్రభుత్వం, నూతన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మూసీ ప్రక్షాళనకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రత్యామ్నాయంగా ఉన్న గోదావరి జలాలను అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ కోరారు. సోమవారం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గం, మండల కమిటీ సమావేశం కల్కూరి రామచందర్ కందడి సత్తిరెడ్డిల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మూసి ప్రక్షాళన కోసం అనేక వాగ్దానాలు చేసి వాటిని నెరవేర్చలేకపోయిందని మూసి ప్రక్షాళన జరిపించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలను నిర్వహించామని జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర ద్వారా ప్రజల్లో విస్తృతంగా చర్చ నిర్వహించినప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం మూసి ప్రక్షాళన కోసం ఏనాడూ పట్టించుకోలేదని దీంతో ఈ ప్రాంత ప్రజలు రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని నూతన ప్రభుత్వం వెంటనే మూసి ప్రక్షాళనకు చర్యలు చేపడుతుందని స్థానిక ఎమ్మెల్యే మూసి ప్రక్షాళన మరియు ప్రత్యామ్నాయ నీటి వనరుగా ఉన్న గోదావరి జలాలను స్థానిక నూతన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తగిన నిధుల్ని తీసుకువచ్చి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అనేక స్థానిక సమస్యలు ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయని వీటన్నిటిపై నూతన ప్రభుత్వం నూతన ఎమ్మెల్యే వెంటనే దృష్టి సారించి వేగంగా పరిష్కారం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, చీర్క శ్రీశైలం రెడ్డి, కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, గాజుల ఆంజనేయులు, మొగిలిపాక గోపాల్, కల్కూరి ముత్యాలు,కర్ణకంటి యాదయ్య కవిడే సురేష్, దొడ్డి బిక్షపతి పాల్గొన్నారు

ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధిని కోల్పోతున్న ఆటో డ్రైవర్లు

- ఆలేరు నియోజకవర్గంలో ఆటోడ్రైవర్‌ల నిరసన మహా ప్రదర్శన

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా అమలు చేస్తున్నమహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వల్ల ఉపాధిని కోల్పోయి రోడ్డున పడిన ఆటో డ్రైవర్ లను ఆదుకోవాలని కోరుతున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఆటో డ్రైవర్ లు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఇటీవల ఆలేరు పెద్ద వాగు నుండి బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, రైల్వే గేట్ మీదుగా, స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు ఆటో డ్రైవర్లు తాము ఉపాధి కోల్పోతున్నామని ప్రదర్శన నిర్వహించారు. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై గంట వరకు ఆటో డ్రైవర్ లు నిరసన ధర్నా నిర్వహించి మండలాలల తహసీల్దార్ల కు వినతి పత్రాలు అందజేశారు.ఆటో వృత్తిని నమ్ముకొని,తమ కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో డ్రైవర్ లు,ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తో పెనం మీద నుండి, పొయిలో పడ్డచందంగా మారిందని వాపోతున్నారు.ఆటో రోడ్డు పై తిరిగితే,ఆటో డ్రైవర్ కుటుంబానికి తిండి,పిల్లల చదువులు,ఫీజులు, నిత్యవసర వస్తువుల,ఇతర అన్ని రకాల అవసరాలతో పాటు, ఫైనాన్స్ లో లక్షల రూపాయలు అప్పు పెట్టి తీసుకున్న రోజు వారీగా ఫైనాన్స్ చెల్లింపులు ఆగిపోయాయని , రోజువారీగా చెల్లింపులు చెల్లించలేకపోతున్నామని చెబుతున్నారు. వద్దనిత్య వసర ఖర్చులకు ఇబ్బందిగా మారిందని,ఆటో డ్రైవర్ ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని చెబుతున్నారు.ఆటో డ్రైవర్ లకు ప్రమాద భీమా 25 లక్షలకు తగ్గకుండా జీ ఓ ను విడుదల చేయాలని,అలాగే భద్రతతో కూడిన సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 17 మండలాలలో దాదాపు 10వేల ఆటోలు ఉంటాయని, బస్సు ప్రయాణం కారణంగాతీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఆయ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు.ఉచిత బస్సు ప్రయాణం మూలంగా, ఆగమవుతున్న ఆటో డ్రైవర్ లకు నెలకు ఆరు వేల రూపాయల జీవన భృతి కింద చెల్లించాలని,ఆటో డ్రైవర్ లు ఫైనాన్స్ లల్లో తీసుకుంటున్న ఆటోలకు ప్రభుత్వం అధిక మొత్తంలో రాయితీలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకుల పోరాటానికి సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలు జిల్లా, నియోజకవర్గ వ్యాప్తంగా మద్దతు తెలుపుతున్నాయి.

ఉమ్మడి నల్లగొండ అభివృద్ధే మా లక్ష్యం

- రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



ఉమ్మడి నల్లగొండ అభివృద్ధే తమ లక్ష్యమని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంత్రిగా ఆయన ప్రమాణస్వీకారం చేసుకొని తొలిసారిగా నల్లగొండకు వెళుతున్న సందర్భంలో సోమవారం దండుమల్కాపురం ఆందోల్ మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలకు 11 గెలుచుకొని కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా రూజువైందన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులన్ని త్వరగా పూర్తి చేస్తామన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పారు. జిల్లా ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాను ప్రగతి పథంలో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్,మండల,పట్టణ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి బోయ దేవేందర్ సుర్వి నరసింహ గౌడ్ మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్ నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెలుగ సుజాత రాజశేఖర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ చెన్నగోని అంజయ్య గౌడ్ ,దండు మల్కాపు రం ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్,దేప శ్యాంసుందర్ ముదిరాజ్, పాల్గొన్నారు.

ఆటో కార్మికుల జీవనోపాది దెబ్బ తీయొద్దు

నవతెలంగాణ-రామన్నపేట



మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో కార్మికులకు ఉపాది కోల్పోతుండటంతో ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను ప్రభుత్వమే చూపించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు ప్రభుత్వాన్ని కోరారు. రామన్నపేట మండల కేంద్రంలో సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఆటోకార్మికులు ఆటోలతో బారీ ర్యాలీ నిర్వహించి, రోడ్డుపై నిరసన వ్యక్తం చేసి అనంతరం స్థానిక తహసీర్థార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ బహదూర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో నడుపుతూ జీవనోపాధిగా పొందుతూ బతుకుతున్న కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆటోల్లో ప్రయాణాలు తక్కువ కావడంతో రోజు కనీసం కూలీ గిట్టుబాటు కాక, ఈఎంఐలు కట్టలేక కుటుంబ పోషణ బారమై కార్మికులకు దిక్కు తోచనిస్థితి నెలకొన్నదన్నారు. వెంటనే ప్రభుత్వం ఆటో కార్మికుల రక్షణకై చొరవ చూపి ప్రత్యామ్నాయ ఉపాది కల్పించాలన్నారు. నెలకు రూ.12 వేల భృతి కల్పించి ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. లేని పక్షంలో కార్మికులను ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య, సీఐటీయు జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, గన్నెబోయిన విజయభాస్కర్, ఆటో కార్మికులు బచ్చ రాములు, బందారపు శ్రీను, రాస రమేష్, నోముల యాదయ్య, పోచయ్య, సామ గోపాల్ రెడ్డి, నర్సింహ్మ, మారగోని హరిష్, మొటె లక్ష్మణ్, తెడ్డు మల్లేషం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రజలందించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేటు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 10 ఫిర్యాదులను స్వీకరించారు. రెవెన్యూ శాఖ 4, ఉపాధి కల్పన శాఖ 3, జిల్లా పంచాయితీ కార్యాలయం, మత్స్యశాఖ, విద్యాశాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేటు సూపరింటెండెంట్ రామ్మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తుకు 31 చివరి తేది

నవతెలంగాణ-భువనగిరిరూరల్

2023-24 విద్యాసంవత్సరానికి గానూ జిల్లా లోని వివిధ ప్రయివేటు, ప్రభుత్వ కళాశాలల్లో వివిధ కోర్సులలో విద్యనభ్యసిస్తున్న అర్హులైన ఎస్సీ విద్యార్థులకు గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం.జయపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పెండింగ్ లో ఉన్న 2022-23 సంవత్సరంకు గాను పోస్ట్ మెట్రిక్ హార్డ్ కాపీలు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి యాదాద్రి భువనగిరి కార్యాలయంలో ఈ నెల 23లోగా సమర్పించాలని కోరారు. విద్యార్థుల ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ పోస్ట్ మెట్రిక్ (ఫ్రెష్ ,రెన్యువల్) కోసం ఈ-పాస్ వెబ్ సైట్ http://telanganaepass.cgg.gov.in నందు దరకాస్తు చేసుకోవాలని కోరారు. ఈ నెల 31 చివరి తేదీ అని తెలిపారు.

ఆనందోత్సవాలలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-బొమ్మలరామారం



క్రీస్తు జయంతి వేడుకలను బొమ్మలరామారం మండల కేంద్రంలోని అషిర్ చిన్నపిల్లల అనాధ ఆశ్రమంలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఆనందోత్స వాలతో భక్తిశ్రద్ధల తో జరుపుకున్నారు. పాస్టర్ ఆశీర్వాద్ మాట్లాడుతూ.. ప్రేమ, శాంతి, కరుణ, సహనం విలువలను ప్రపంచానికి చాటిన యేసుక్రీస్తు బోధనలు అందరూ పాటించాలని తెలిపారు. చిన్నారులు వేషధారణ లో ఆకట్టుకున్నారు. క్రీస్తు జయంతి సందర్భంగా చిన్నారి బాలయేసు దీవెనలతో ప్రతి కుటుంబ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి క్రీస్తు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఈ కార్యక్రమంలో ఫాదర్స్ భక్తులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరుతూ సోమవారం ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో ప్రధానమంత్రి వికాసిత భారత సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పుల్లం పద్మ యాదిరెడ్డి, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు ప్రజలని ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి జిల్లాలో 421 గ్రామాలలో జనవరి 25 తేదీ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమక్షంలో వివిధ విభాగాలు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎంఏ సలీం , గ్రామస్తులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో వికసిత్ భారత్ కార్యక్రమం స్క్రీన్ పై ప్రత్యక్ష ప్రసారం ను వీక్షించి అక్కడి గ్రామ ప్రజలకు బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ పి.వి. శ్యామ్ సుందర్ రావు తుంగతుర్తి అసెంబ్లీ కో-కన్వీనర్ కూరాకుల వెంకన్న, మాజీ జిల్లా కార్యదర్శి లింగాల శ్యామ్ సుందర్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడు శంకర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మరాఠి కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అంటే ఏమిటి? ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి అనే దాని మీద, రెండు నెలల పాటు దేశవ్యాప్తంగా ప్రజల్ని, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల్ని చేరుకోవడం, అర్హులందరికీ ఆ పథకాలు అందేలా చూసేందుకు ఓ భారీ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు.

సీపీఐ మండల కమిటీ సమావేశం

నవతెలంగాణ-తుర్కపల్లి



మండలకేంద్రంలోని జెఎం ఫంక్షన్ హాల్లో సోమవారం సీపీఐ మండల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీ హామీల్లో బాగంగా రెండు హామీలు నెరవేర్చి అమలుచేయడం మంచివిషయమన్నారు.మిగతగా హామీలు కూడా ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.తుర్కపల్లి మండలంలోని ఇబ్రాహీంపూర్, ముల్కలపల్లి, మాదాపురం,తుర్కపల్లి గ్రామాల్లో పేద ప్రజలకు సంబంధించి నెలకొన్న పోడు భూములు, అసైన్మెంట్ భూముల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో భూ కబ్జాదారులకు వత్తాసుపలికిన రెవెన్యూ అధికారులను వదిలిపెట్టొద్దని డిమాండ్ చేశారు.అర్హులైన పేదలకు ఇళ్లు,ఇళ్ల స్థలాలు అందచేయాలని కోరారు.ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరు అభివృద్ధిలో ముందుండాలని కోరుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ, సీపీఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య, మండల పార్టీ సీనియర్ నాయకులు గుంటిపల్లి సత్తయ్య,కార్యవర్గ సభ్యులు వల్లపు భగవంతు,వసంత,బొట్టు భూమయ్య,డొంకేన గడ్డమీది రాములు,నాగపూరి నర్సింహ,జిన్న ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల నిర్మూలనకు కఠిన చర్యలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఎక్సైజ్ పరిధిలో బెల్టు షాపుల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎక్సైజ్ టి దీపిక సోమవారం తెలిపారు. ఎక్సైజ్ పరిధిలో కొత్తగా టెండర్ వేసిన మద్యం షాపుల అమ్మకాలు నిర్వహణ సజావుగా జరుగుతుందన్నారు. షాపులలో పూర్తి స్టాక్, అన్ని రకాల మద్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మద్యం ప్రియులు బెల్టు షాపులను ప్రోత్సహించవద్దని, అనుమతి ఉన్న వైన్సులోనే కొనుగోలు చేయాలని కోరారు. బెల్ట్ షాపుల నిర్మూలనకు వినియోగదారులు ఎక్సైజ్ పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ షమీ కుమార్, పరుష బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

108 లో మహిళా సుఖ ప్రసవం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెల్లవారుజామున 4 గంటల 46 నిమిషాలకు బోనగిరి మండలానికి చెందిన ముస్తాలపల్లి గ్రామం నుండి 108 కు సమాచారం అందిందగా, పసునాడు దుర్గా అనే నిండు గర్భిణీ కాన్పు కోసం ఆసుపత్రికి తరలించడానికి 108 కు సమాచారం ఇచ్చారు . భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలోనే పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ లోనే సుఖ ప్రసవం చేసిన్నట్లు 108 సిబ్బంది తెలిపారు. రెండవ కానుపులో పండంటి మగ బిడ్డకు జన్మనివ్వడం జరిగిందిబ మాస్ కుంట గ్రామానికి రాగానే అంబులెన్స్ లోనే డెలివరీ అయిందని, తల్లి, బిడ్డలు క్షేమంగా ఉన్నట్టు సిబ్బంది తెలిపారు. మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించన్నట్లు తెలిపారు. ఈఎంటి శశికిరణ్, పైలెట్ మహేందర్ రెడ్డిలను కుటుంబ సభ్యులు అంబులెన్స్ లోనే కాన్పు చేసినందుకు అభినందించారు.

గ్రామాలకు ఆర్టీసీ బస్సు నడపాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని లక్ష్మాపురం గ్రామం నుండి వయా రామన్నపేట, సిరిపురం, పోచంపల్లి మీదుగా హైదరాబాద్ వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ సిరిపురం గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు ఆధ్వర్యంలో సోమవారం నార్కట్‌పల్లి డిపోమేనేజర్ వెంకటమ్మ, డిపో సూపర్‌ంటెండెంట్ నరసింహలను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనాకు ముందు వరకు లక్ష్మాపురం గ్రామం నుండి బస్సు నడిచిందని దానిని తిరిగి కొనసాగించాలని ఆయన కోరారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. బస్సును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉప సర్పంచ్ దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ రామకృష్ణ విద్యాలయం లో ఘనంగా తానా అమ్మ నాన్న గురువు పద్యార్చన

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో సోమవారం శ్రీ రామకృష్ణ విద్యాలయంలో తానా అమ్మ నాన్న గురువు పద్యార్చన ఘనంగా పాఠశాల కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా, 100 దేశాల్లో ఉన్న వందకు పైగా తెలుగు సంఘాల సమన్వయంతో వందేవిశ్వమాతరమ్ పేరుతో ,చిగురుమళ్ళ శ్రీనివాస్ 100 దేశాల్లో నిర్వహిస్తున్న శాంతి సద్భావ-నయాత్రలో భాగంగా, తానా అమ్మ నాన్న గురువు శతక పద్యార్చన కార్యక్రమాన్ని, తానా అధ్యక్షులు నిరంజన్, శృంగవరపు తానా పూర్వ అధ్యక్షులు జయశేఖర్ తాళ్ళూరి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని వివరించారు. ఆలేరులోని శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థులు చిగురుమళ్ళ శ్రీనివాస్ రచించిన అమ్మ శతకం, నాన్న శతకం, గురువు శతకాలలోని పద్యాలను కంఠస్థం చేసి 600 మంది విద్యార్థులు, మరియు ఆచార్యుల బృందం సామూహిక గానం చేశారు. ప్రధానోపాధ్యాయులు బండిరాజుల శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల మరియు పెద్దల పట్ల గౌరవం పెంచడానికి. ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్దులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, పెండెం విజయ భవాని, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, గుండు లలిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సన్మానం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

పట్టణకేంద్రంలో ప్రముఖ ధార్మికవేత్త కాచారం కైలాసపుర శ్రీ రేణుక వాసవి బసవ లింగేశ్వర దేవాలయాల ఆశ్రమ వ్యవస్థాపకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలకు పార్టీ అభిమానులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నువ్వుల రమేష్ , యాదగిరిగుట్ట పట్టణ కేంద్రానికి చెందిన రాష్ట్ర ప్రముఖ ఆర్యవైశ్య నాయకుడు లెంకలపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఓటు హక్కు నమోదు చురుకుగా చేపట్టాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కొత్త ఓటు హక్కు నమోదు వీఆర్వోలు చురుకుగా చేపట్టాలని, ఆలేరు ఏఈఆర్వో, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఎల్ఓలకు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కు నమోదు చేయాలని కోరారు. విధులు బాధ్యతల గురించి బిఎల్ఓ లకు వివరించారు. ఓటర్ల మొబైల్ నెంబర్లు ఈమెయిల్ ఐడి ల సేకరణ, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నివేదికలు పారంలను సమర్పించడం తద్వారా, పేర్లు తొలగించాల్సిన వ్యక్తులకు నోటీస్ జారి చేయాలన్నారు.నియమించబడిన ప్రదేశాలలో నోటీసుల ప్రదర్శించాలన్నారు. శిక్షకులు దూడల వెంకటేష్ ,హరినదురెడ్డి తిరుపతిరెడ్డిలు బిఎల్ఓ లోనిదేశించి మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలలో ఓటర్ జాబితా చదవడం ఓటర్ల రిజిస్ట్రేషన్ కోసం పట్టణ ప్రాంతాల్లో అర్థబ్ల్యులకు అనుసంధానంగా వ్యవహరించాలన్నారు. ఇండియా పోస్ట్ నుండి బటవాడ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రణయ్, సీనియర్ అసిస్టెంట్, కె కిస్టు, ఆర్ ఐ, సత్యనారాయణ, నరేంద్ర చారి, బిఎల్ వోలు, అంగన్వాడీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



'ఇది ప్రజల విజయం'

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

తన విజయం ప్రజల విజయమని, ప్రజలు 39 ఏండ్ల చరిత్రను తిరగరాశారని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి భువనగిరి చౌరస్తా వద్ద నిర్వహించిన విజ యోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ పోచంపల్లి మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ ప్రాంత ప్రజలకు మున్సిపల్ పురపాలక కేంద్రంలో24 గంటల వైద్యం అందించి అంబులెన్స్ ఏర్పాటు ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వల్లో గుర్రపు డొక్కా ఆకులను తొలగించి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలతో పాటు కార్మికుల ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పోచంపల్లి మండల ప్రజలకు మిషిని భగీరథ ద్వారా సాగునీరు అందించేందుకు కృషి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. జూలూరు.. రుద్రవెల్లి బ్రిడ్జి నిర్మాణం శివారెడ్డి గూడెం దంతూరు బ్రిడ్జి నిర్మాణం ఇంద్రియాల బ్రిడ్జి నిర్మాణం పనులు చేసేందుకు కృషి చేస్తామన్నారు. దేశ్ముఖ నుండి పిలాయిపల్లి బీటి రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వెన్నెల మండల అధ్యక్షులు పాక మల్లేశం, తడక వెంకటేశం, సామ మధుసూదన్ రెడ్డి, మరి నరసింహారెడ్డి, రాఘవరెడ్డి, భారత లవ కుమారు, కౌన్సిలర్ భోగభానుమతి, విష్ణు రజితరాజు, సుజన మమత, నాయకులు పాల్గొన్నారు.

గురుకులంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని సర్వేలు గురుకుల విద్యాలయంలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 600 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్యశిబిరంలో సర్వేలు పూర్వ విద్యార్థులైన డాక్టర్ యాదగిరి, భాస్కర్, హరిప్రసాద్ లతోపాటు నార్కెట్‌పల్లిలోని కామినేని వైద్య ఆసుపత్రికి చెందిన 20 మంది డాక్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డాక్టర్ బూడిద నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లేశం, సభ్యులు శంకరాచారి, రఘునందన్ పాల్గొన్నారు.



మంత్రికి స్వాగతం పలికిన కలెక్టర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం నల్లగొండ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పుష్ప గుచ్ఛం అందచేసి స్వాగతం పాలికారు.

చిట్యాలకు చేరుకున్న అయోధ్య రాముని అక్షింతలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



అయోధ్య రాముని అక్షింతలు చిట్యాల మండల కేంద్రానికి చేరుకున్నాయి. స్థానిక అయోధ్య కరసేవకులు కన్నెబోయిన మహాలింగం యాదవ్, గుండ్ల నరసింహ ముదిరాజ్, పలువురు హిందువులు స్థానిక శివాలయానికి అక్షింతలను తీసుకువచ్చారు. ఈనెల 31వ తేదీ వరకు శివాలయంలో జరిగే హనుమాన్ చాలీసా పఠనం కు భక్తులు హాజరుకావాలని కర సేవకులు విజ్ఞప్తి చేశారు. జనవరి 1 నుండి 7వ తేదీ వరకు చిట్యాల మండలంలోని గ్రామాల్లో అక్షింతలకు పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ద్వారా జనవరి 22వ తేదీన జరిగే అయోధ్య రామ మందిరం ప్రారంభ ఉత్సవ కార్యక్రమాన్ని వీక్షిస్తూ హిందువులందరూ గ్రామాల్లోని దేవాలయాల్లో దేవునికి అక్షింతలు చల్లుతూ పూజలు చేయాలని వారు వివరించారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

- కలెక్టర్, డీపీఓలకు వినతి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికులకు 8 నుండి12 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే ఇప్పించాలని జిల్లా కలెక్టర్, డిపిఓలకు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతు.. జిల్లాలో 844 గ్రామపంచాయతీలలో సుమారు 3,222 మంది కార్మికులు వివిధ రకాల పనులు చేస్తున్నారని వీరిలో 90 శాతం పైగా పేద, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల వారే ఉన్నారని అన్నారు. గ్రామ పంచాయతీలలో అనేక కష్టనష్టాలకు ఓర్చి పనిచేస్తున్న వీరికి ఇచ్చే వేతనాలు తక్కువే అని అవి కూడా 8 నుండి 12 నెలలుగా పెండింగ్ లో ఉండడంతో అప్పులు, చేసి బ్రతకాల్సిన పరిస్థితి



దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు జీతాలు రాక పస్తులు ఉండే పరిస్థితి వచ్చిందని అందుకే జిల్లా కలెక్టర్, డిపిఓ జోక్యం చేసుకొని కార్మికులకు వేతనాలు ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్పంచుల కాలం ముగిస్తుండడంతో సర్పంచులు పాత కార్మికులను తొలగించి కొత్త కార్మికులను నియమించుకునేటందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టాలని కోరారు. పెద్దవూర మండలంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు పెంచిన వెయ్యి రూపాయల వేతనం ఇప్పటికీ ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్, కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతేపాక వినోద్ కుమార్, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి పగిడిమర్రి సర్వయ్య, జిల్లా నాయకులు నీలా ఆంజనేయులు, కొండేటి నర్సయ్య, నరేష్,జీలం యాదయ్య పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలంలోని నోముల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984-85 విద్యా సంవత్సర 10వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో సహా హాజరై ఆనాటి జ్ఞాపకాలను నాడు బోధించిన ఉపాధ్యాయులతో, తోటి విద్యార్థులతో జ్ఞప్తికి తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆ బ్యాచ్ ఆధ్వర్యంలో పాఠశాలకు 200 గ్రంథాలయ బుక్స్, 10 బ్యాగులు అందజేశారు. పాఠశాల గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలను తమకు తెలిపినట్లైతే అవసరమైనప్పుడు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు ముసుకు కృష్ణారెడ్డి, భీమిరెడ్డి సత్తిరెడ్డి, కనుకుల పుల్లారెడ్డి, కందికట్ల నారాయణ, సత్యనారాయణ, సూర్యనారాయణ, స్థానిక ఉపాధ్యాయురాలు సుందరి, కవిత, నాటి విద్యార్థులు కందికట్ల కరుణాకర్, కె నరసింహ చారి, గుండగోని యాదగిరి, కందాల శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, సామ అలివేలు, ముసుకు సంధ్య, విమల, వసంత, రాచకొండ రాజయ్య, ఆర్ భద్రయ్య, బి గోవింద్ ,తీగల జీవన్ రెడ్డి, ముసుకు రాంరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయాలను అమలుపరిచే బాధ్యత అధికారులదే



- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వం తీసుకున్న 6 గ్యారెంటీ ల నిర్ణయాల పథకాలను అమలుపరిచే బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్ అధ్యక్షతన మండల వివిధ శాఖల అధికారుల, సర్పంచుల, ఎంపీటీసీల తో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు సేవ చేయాలని ఆశీర్వదించారని, ప్రజల నిర్ణయం అద్భుతం, డబ్బులు వారి నిర్ణయాన్ని మార్చలేక పోయిందన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు సేవలు చేసి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అధికారులు సద్వినియోగం చేసి అర్హులైన అందరికీ ప్రగతి ఫలాలు అందించాలన్నారు గత పది సంవత్సర కాలంలో ఒక్క కొత్త రేషన్ కార్డును కూడా ఇవ్వలేదన్నారు. ఆరోగ్యలక్ష్మి కార్డు కావాలంటే రేషన్ కార్డు ఇవ్వాలన్నారు .అర్హత గల వారందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలు సంతృప్తిగా ఉండే విధంగా అధికారులు పనిచేయాలని, వ్యక్తిగతంగా పని ఒత్తిడి ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు అండగా ఉంటుందని, స్వేచ్ఛగా తమ పని చేసుకోవచ్చున్నారు. అంతకుముందు వివిధ శాఖల అధికారుల తో పరిచయం చేసుకున్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే బాలు నాయక్ ను ఘనంగా సన్మానించారు. మొదటిసారిగా మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఎంపీపీ ,ఎంపీడీవో ఎమ్మెల్యేను సన్మానించారు. వచ్చేనెల సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున మండల పరిషత్ ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులను ఎమ్మెల్యే చేత సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శర్మ తాసిల్దార్ సంతోష్ కిరణ్ ,ఎంపీటీసీలు, సర్పంచులు ,గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పెదవూర



అచ్చంపేటలో నిర్వహించిన వసతి గృహ ఆశ్రమ పాఠశాలల జోనల్ లెవెల్ క్రీడా పోటీలలో పెద్దవూర గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. లాంగ్ జంప్, 400 మీటర్స్ రిలే (అథ్లెటిక్స్)లో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు. మునావత్ సాయి, మణికుమార్, పాతులోతు పవన్, హరీష్, వాలీబాల్ క్రీడలో రవీందర్, సుమన్, చిరంజీవి, సతీష్, అంజిబాబులు గోల్డ్ మెడల్స్ సాధించారు. వారిని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలోజీ నాయక్, వసతి గృహ సంక్షేమ అధికారి కొల్లు బాలకృష్ణ, మరియు వసతి గృహ సిబ్బంది అభినందించారు. ఈ జోనల్ లెవెల్ క్రీడల్లో విద్యార్థులు మంచి ప్రతిభను చూపడానికి, వారికి సరైన దిశ నిర్దేశాన్ని చూపించిన ఆశ్రమ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రామయ్యను ప్రత్యేకంగా అభినందించారు.

బస్సు సౌకర్యం కల్పించాలని మేనేజర్‌కు వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



దొండవారిగూడెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్ చిరుమల్ల చంద్రకళ బిక్షం సోమవారం మిర్యాలగూడ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దొండవారిగూడెంకు బస్సు సౌకర్యం కల్పించినట్లయితే చుట్టుపక్కల గ్రామాలైన జగ్గుతండ, వాల్యుతండా, జేత్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్, సామ్యతండా, బీసీకాలనీ ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. డిపో అధికారులు స్పందించి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వినతిని అందజేసిన వారిలో పాండు పాల్వాయి, కొండలు తదితరులు ఉన్నారు.

పవర్లూమ్ కార్మికులకు ఇంటి స్థలం, ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

- చేనేత జౌళీ శాఖ మంత్రి తుమ్మలకు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ వినతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్రంలో పవర్లూమ్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యేక కోటా ద్వారా 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కోశాధికారి దండంపెల్లి సత్తయ్య లు కోరారు. సోమవారం హైదరాబాదులోని బంజారాహిల్స్ మంత్రి క్వార్టర్స్ లో చేనేత జౌలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు తెలంగాణ పవర్‌లుం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ముషం రమేష్, కురపాటి రమేష్‌లతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెం పల్లి సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పవర్లూమ్ కార్మికులు లక్ష మంది పైగా ఆధారపడి జీవిస్తున్నారు. వీరిలో ఎక్కువమంది సొంత ఇల్లు లేక అద్దె ఇండ్లలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది యజమానులు వేసిన షెడ్లలో నివాసం ఉంటూ రోజుకు 14 గంటలు పని చేస్తున్నారు. చేసిన కష్టానికి తగిన ఫలితం రాక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారింది. అప్పుల బాధలతో అనేక ఇబ్బందులు పడుతున్న పవర్లూమ్ కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం కార్మికుడిని యజమాని చేయాలని వర్కర్ టు ఓనర్ పథకాన్ని ప్రకటించి సిరిసిల్లకే పరిమితం చేసిందని, ఆ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖలకు ఉపయోగపడే వస్త్రాలన్నింటిని రాష్ట్రంలో కార్మికుల చేత చేయించి ఉపాధి అవకాశాలు పెంచడానికి ప్రయత్నం చేయాలని కోరారు. టెక్స్టైల్ అపరల్ పార్క్ నిర్మాణం వెంటనే పూర్తిచేసి ఉపాధి కల్పించాలని, పవర్లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇచ్చి ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా సౌకర్యం పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. త్రిఫ్ట్ పథకాన్ని చేనేత కార్మికుల తరహాలో పవర్లూమ్ కార్మికులకు కూడా డబుల్ డబ్బులు ఇవ్వాలని కోరారు. పెండింగ్ లో ఉన్న యారన్ సబ్సిడీ డబ్బులు, బతుకమ్మ చీరల పథకాన్ని కొనసాగించి పెండింగ్ లో ఉన్న



బకాయిలు విడుదల చేయాలని మంత్రిని కోరారు. వస్త్ర ఉత్పత్తి కేంద్రాలలో నూలు రంగులు రసాయనాల డిపోను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడెం రమణ, రాష్ట్ర కమిటీ సభ్యులు గంజి నాగరాజు, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యావ్యవస్థపై నియంత్రణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



కార్పొరేట్ విద్యావ్యవస్థపై ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా నియమితులైన బుర్ర వెంకటేశంని డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. కార్పొరేట్ విద్యా వ్యవస్థలను నియంత్రించాల్సిన గత ప్రభుత్వం వారికి పూర్తి స్వేచ్ఛ నిస్తు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని విద్యకు దూరం చేశారని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం లోనైనా కార్పొరేట్ వ్యవస్థ ను నియంత్రించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ స్కూళ్లను, కాలేజీలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా హక్కు చట్టం అమలు చేయాలని కోరారు.



దళిత బంధు యూనిట్లను గ్రౌండ్ చేయాలి

- దళిత బంధు సాధన కమిటీ నాయకులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ నియోజకవర్గ పరిధిలో దళిత బంధు పథకం ద్వారా ఎంపికైన లబ్దిదారులకు మంజూరైన 1,055 యూనిట్స్‌ను గ్రౌండ్ చేయాలని దళిత బంధు సాధన కమిటీ నాయకులు పాలడుగు నాగార్జున, బకరం శ్రీనివాస్, అద్దంకి రవిలు కోరారు. సోమవారం దళిత బంధు సాధన కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వము ద్వారా 1050 మంది దళితులను దళిత బంధు పథకం ద్వారా ఎంపిక చేసి ఉన్నారనీ బ్యాంకు ఎకౌంటు ఓపెన్ చేయడం జరిగిందనీ అన్నారు. గ్రామ కార్యదర్శులు ఎంపీడీవోల ద్వారా మున్సిపల్ వార్డు కమిషనర్ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులందరికి సమాచారం అందించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 8న లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సమావేశపరిచి లబ్ధిదారులను చైతన్యపరిచి ప్రొసీడింగ్స్ ఇచ్చారనీ తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చినందువలన యధావిధిగా సాగాల్సిన గ్రౌండింగ్ ప్రక్రియ ఆగిపోయినది. మంజూరైన నిధులను వెంటనే గ్రౌండింగ్ చేసి జీవనోపాధి పొందుటకు అవకాశం కల్పించి నిధులు విడుదల చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ నాయకులు కత్తుల జగన్ కుమార్, కందుల లక్ష్మయ్య, బొజ్జ వెంకన్న, బడుపుల శంకర్, చింత సైదులు, తలారి పరమేష్, ఆరె కంటి నరసింహ, కందుల రమేష్, ఏపూరి జానయ్య, పాలడుగు ఆంజనేయులు, పుల్లెంల కొండల్, దాసరి జానయ్య, జె. అంజయ్య, కత్తుల చరణ్, కందుల విజయ్, బొజ్జ సైదులు, ఖతర్నాక్ రత్నగిరి, శ్రీనివాస్, జై గణేష్, కత్తుల చక్రి, మేడి అశోక్, పెరికే శ్రీను, బొల్లు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతా

- మూడు నెలల్లో బ్రాహ్మణ వెల్లంల, ఉదయ సముద్రం పూర్తి చేస్తాం
- గ్రామ గ్రామాన రోడ్లు వేస్తాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతానని ఆర్ అండ్ బి సినీ పరిశ్రమల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారి మండలానికి విచ్చేసిన సందర్భంగా నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సారథంలో ఆ పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మండల కేంద్రంలో గల మునుగోడు చౌరస్తాలో భారీ గజమాలతో క్రేన్ సహాయంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో నల్లగొండ జిల్లాను ఆదర్శ జిల్లా గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

నార్కట్ పల్లి అంటేనే బస్ డిపో..

స్వాతంత్రానికి పూర్వం నైజాం నవాబుల కాలం నుంచి బస్ డిపో ఉన్నదని నార్కట్ పల్లి అంటేనే బస్ డిపో అని డిపోకు పూర్వం తెచ్చేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృషి చేస్తామన్నారు. గతంలో కంటే ఎక్కువ బస్సులు డిపోకు తెప్పిస్తామన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగ్గా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఆర్టీసీని కుదించే క్రమంలో ఈ డిపోన్ను తొలగించేందు కు ప్రయత్నిస్తే తాను అడ్డుకొని నిలబెట్టాలని చెప్పారు.

మూడు నెలల్లో బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం పూర్తి చేస్తాం అలనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన బ్రాహ్మణ వెల్లంల ఉద్దేశముద్రం ఉదయ సముద్రం ప్రాజెక్టును కాలువలను మూడు నెలల్లో పూర్తి చేసి మండలంలో నలభై వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే తొలి క్యాబినెట్ సమావేశంలో మంత్రి



ఉత్తంకుమార్ రెడ్డితో నకిరేకల్ మునుగోడు ఎమ్మెల్యేలు వేముల వీరేశం రాజగోపాల్ రెడ్డి లతో కలిసి చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. వేగవంతంగా ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

గ్రామ గ్రామాన రోడ్లు వేస్తాం..

ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి రవాణా సౌకర్యం మెరుగుపడినప్పుడే ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేస్తానని తానే స్వయంగా ఆర్ అండ్ బి మంత్రిగా బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు మండలంలోని షేర్ బావి గూడెం నుంచి అప్పాజీపేట వరకు, నార్కట్ పల్లి నుంచి మాండ్రా వరకు రోడ్డును పూర్తి చేస్తామని చెప్పారు.

ఈవిజయోత్సవ బైక్ ర్యాలీలో ఆ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పిటిసిలు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, ఉండ్రా భాగ్యమ్మ కొంపెల్లి సైదులు, సర్పంచులు స్రవంతి, మాదాసు చంద్రశేఖర్, దాసరి రాజు, మల్లేష్, దొండ సౌమ్య రమేష్, ఎల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్, పట్టణ అధ్యక్షులు భరత్ గౌడ్ సీనియర్ నాయకులు సట్టూ సత్తయ్య అలుగుబెల్లి వివేకానంద రెడ్డి, నర్సిరెడ్డి, పశుపతి ఎండి సర్వర్ అలీ పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటిసారి చిట్యాల పట్టణానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి వచ్చిన సందర్భంగా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం జరిగిన సభలో మంత్రి ప్రసంగిస్తూ చిట్యాల పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఫ్లైఓవర్ నిర్మాణానికి జనవరి నెలలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని, చిట్యాల నుండి భువనగిరి వరకు నాలుగు లైన్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. చిట్యాల మున్సిపాలిటీకి అధిక నిధులు ఇచ్చి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్య, వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

చిట్యాల పీఏసీఎస్ పాలకవర్గ సమావేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల ప్రభుత్వ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ సమావేశం సోమవారం జరిగింది. సంగం ఆదాయ వ్యయ నివేదికలను పరిశీలించి సభ్యులు ఆమోదించారు. సంఘం చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ రైతుల ఖాతాల్లో 18 కోట్ల 46 లక్షల 38 వేల 792 రూ.లు జమ చేయడం జరిగిందని తెలిపారు. సంఘంలో ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వైస్ చైర్మన్ మెండె సైదులు, డైరెక్టర్స్ పాల్గొన్నారు.

సమగ్ర విచారణ చేపట్టాలి

- వాడివేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం
- తాగునీటి సరఫరాపై గరం..గరం

నవతెలంగాణ-నల్గొండ టౌన్

నల్గొండ మున్సిపల్ పాలకవర్గం సమావేశం వాడివేడీగా జరిగింది. సోమవారం నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలపై కౌన్సిలర్లు ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రధానంగా మంచినీటి సరఫరా, నీటిశుద్ధిలో ఉపయోగించాల్సిన రసాయానాలు కొరత అభివృద్ధి పనుల నాణ్యత, ఆదాయ, వ్యయాలపై సమగ్ర విచారణ జరిపించాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో రెండు నెలలుగా సురక్షితమైన నీటిని సరఫరా చేయకపోవడంతో ప్రజలు రోగాల భారిన పడాల్సిన దుస్థితి



ఏర్పాడిందని కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అలం బ్లీచింగ్ గ్యాస్ వంటి రసాయానాలు కొరత ఉత్పన్నమైనప్పుడు అధికారులు ఏం చేశారని ప్రశ్నించారు. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయాలు ఖర్చులపై వచ్చే సమావేశం నాటికి కౌన్సిల్ ముందు ఉంచాలని సూచించారు. వీధిదీపాల నిర్వహణకు సంబంధించి రూ.5 కోట్ల బకాయిలు చెల్లించకుండా ఎందుకు జాప్యం చేశారని నిలదీశారు. మంచినీటి శుద్ధిలో ఉపయోగించే రసాయానాలు కొరతపై మున్సిపల్ చైర్మన్ బాధ్యత తీసుకోవాలని కౌన్సిల్ ఖయ్యుంబేగ్ డిమాండ్ చేయడంతో కొంత సేపు ఇరు వురి మధ్యన వాగ్వివాదం చోటు చేసుకుంది. చైర్మన్ సైదిరెడ్డి మాట్లాడుతు ఇటీవల జరిగిన ఎన్నికల నేపథ్యంలో టెండర్ల ప్రక్రియ నిర్వహించే అవకాశం లేకపోవడంతో కాస్త జాప్యం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అభ్యర్థన మేరకు అప్పటి ప్రభుత్వం వార్డుల సమగ్రాభివృద్ధికి రూ.55 కోట్లు మంజూరు చేసిందన్నారు. వాటికి సంబంధించిన పనులకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలని అధికారులకు సూచించారు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కమిషనర్ వెంకటేశ్వర్లు, ఈఈ రాములు ఏసీపీ నాగిరెడ్డి, బాజపా తెరాస బండారు ప్రసాద్, ఫోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘనసన్మానం

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పెన్షనర్స్ డే సందర్భంగా సోమవారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ను ఘనంగా సన్మానించా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా క్యాంపు తలుపులు రిటైర్డ్ ఉద్యోగుల కోసం ఎల్లవేళలా తెరిచి ఉంటాయని, సంఘ భవనం వీలైనంత త్వరలో పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దామోదర్ రెడ్డి, చిలివేరు చంద్ర శేఖర్, వెంకట్ రెడ్డి, జెల్ల శ్రీశైలం, గాయం నారాయణ రెడ్డి, పంగునూరి లింగయ్య, కార్యవర్గం, కార్యవర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



యువ సంఘర్షణ ఫౌండేషన్‌కు ఆర్థిక తోడ్పాటు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

యువ సంఘర్షణ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనుమోజు రామాచారికి చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామానికి చెందిన నాతాళ్ల యాదగిరిరెడ్డి రూ. 5000లు సోమవారం చెక్కు ద్వారా తన తోడ్పాటును అందజేశారు. ప్రస్తుతం యాదగిరి రెడ్డి హైదరాబాద్ మల్లాపూర్ జడ్పీహెచ్ఎస్ లో హెచ్ ఎం గా విధులు నిర్వహిస్తున్నారు. బాలికల్లో ఆత్మస్థైర్యం కలిగేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుండడం పట్ల ఆయన ను, ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా విరాళాన్ని అందించిన ప్రధానోపా ధ్యాయుడికి అనుమోజు రామాచారి కృతజ్ఞతలు తెలిపారు.



చైర్మెన్ పదవికి గండం

- అవిశ్వాసానికి అంతా సిద్ధం
- జాయింట్ కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-నల్లగొండటౌన్



నల్లగొండ: రాష్ట్ర రాజకీయాల్లో సమూల మార్పులు రావడంతో నల్లగొండ జిల్లాలో కంచు కోటగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. ఆరు స్థానాలకు గాను ఆరు స్థానాలను కైవసం చేసుకుంది. ఉమ్మడి నల్లగొండలో 12 స్థానాలకు గాని 11 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటే 1 స్థానంతో బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. ఇక తెలంగాణాలో 64 స్థానాలతో ఎవరితో పొత్తు లేకుండా ప్రభుత్వం సొంతంగా ఏర్పాటు చేసుకున్నారు. ఈ తరుణంలో నల్లగొండలో మాత్రం ఊహించని రీతిలో మార్పులు జరగబోతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నల్లగొండ మున్సిపల్ చైర్మన్ పదవిని మందడి సైదిరెడ్డికి కాకుండా వేరే వారికి ఇవ్వాలని కొట్లాడిన ఫలితం శూన్యంగా మిగిలింది.

ఎప్పుడు ఎప్పుడా అని ఎదురు చూస్తున్న తరుణం ఇపుడు రానే వచ్చింది. అసమ్మతితో మున్సిపల్ చైర్మన్ పదవి పై అవిశ్వాసం దిశగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అడుగులు వేస్తున్నాయి. అది ప్రభుత్వం ఏర్పడిన రెండు మూడు రోజుల్లోనే నల్లగొండ మున్సిపల్ చైర్మన్ గిరిని కాంగ్రెస్ పార్టీ వశం చేసుకోబోతుంది. గతంలో ఉన్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అనుచరుడు మందడి సైదిరెడ్డికి మున్సిపల్ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. పేరుకు మాత్రమే సైది రెడ్డి చైర్మన్ గా కొనసాగేవారు అన్ని ఎమ్మెల్యే అనుమతితోనే పనులు జరిగేవి అనేది అందరికి తెలిసిన విషయమే. వైస్ చైర్మన్ రమేష్ గౌడ్ కి అలాగే కౌన్సిలర్లకు వాళ్ల వాళ్ల వార్డుల్లో ఎలాంటి పనులు కావాలన్నా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిని అడిగే పరిస్థితి నెలకొనేది. ఈ విషయమై గత ఏడాది క్రితం నాగార్జున సాగర్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు రహస్య మంతనాలు చేసి మున్సిపల్ చైర్మన్ తొలగించాలని రంగం సిద్ధం చేసుకున్నారు. కానీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకొని వారిని బుజ్జగించారు.

అప్పట్లో అలా....

మున్సిపల్ చైర్మన్ అలాగే వైస్ చైర్మన్ ఎన్నికకు నల్లగొండ మున్సిపల్ కౌన్సిలర్లు మొత్తం 48 మంది ఉన్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు 23, కాంగ్రెస్ కౌన్సిలర్లు 18, ఎంఐఎం 1, బీజేపీ 6 మంది సభ్యులు ఉన్నారు. ఎక్స్ అఫీషియో ఓటర్లు 6 మొత్తంగా 29 మంది బీఆర్ఎస్ ఉండే సరికి బీఆర్ఎస్‌కి నల్లగొండ మున్సిపాలిటీ వారికి చేజిక్కింది.

అవిశ్వాసం దిశగా కౌన్సిలర్లు..

నల్లగొండ మున్సిపాలిటీలో మొదటి నుంచి కౌన్సిలర్లుకి అలాగే మున్సిపల్ చైర్మన్‌కి సోంపక వర్గాలుగా ఏర్పడి ఎమ్మెల్యే దగ్గర జట్లుగా ఉండే వారు కానీ తెలంగాణలో వచ్చిన శాసనసభ ఎన్నికలతో అది బహిరంగంగానే బహిర్గతం అయ్యింది. మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ రమేష్ గౌడ్ తన అనుచరులతో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు 8 మంది కౌన్సిలర్లుతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికతో అసమ్మతికి ఆజ్యం పోసినట్లు అయ్యింది. అలాగే కంచర్లకు నల్లగొండ పట్టణంలో పెద్ద ఎత్తున ప్రజల ఆదరణ కోల్పోయినట్లు అయ్యింది. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వీరి చేరికతో ఆశించిన దానికన్నా ఎక్కువే లాభం చేకూరింది. రూ. 1350 కోట్ల రూపాయలతో నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అభివృద్ధి పనులకు బీజం వేసిన కౌన్సిలర్లు పార్టీ మార్పుతో కొంత మేర ఇబ్బంది పడినట్లు స్పష్టంగా తెలుస్తుంది.

రంగం సిద్ధం..

ప్రభుత్వం ఏర్పడగానే ఎలాగూ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రి పదవి వస్తుందని కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు ధీమాతో ఉన్నారు. నల్లగొండలో జరిగే మొట్ట మొదటి మార్పు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సీటు కాంగ్రెస్ పార్టీ వశం చేసుకునే దిశగా రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. 18 మంది కౌన్సిలర్లుతో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేడు మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ గౌడ్ చేరికతో 26 కి చేరింది. అలాగే బీజేపీ కౌన్సిలర్ చేరికతో 27కి అలాగే ఎక్స్ ఆఫీషియో ఓట్లు 1 కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అలాగే ఎమ్మెల్సీ 1 ఓటుతో అలాగే కొంత మంది బీజేపీ, బీఆర్ఎస్ అసమ్మతి నేతలు వీరికి లోపాయికరిగా పనిచేస్తారు. కావున 35 ఓట్లుగా పడే అవకాశం ఉంది. అవిశ్వాస తీర్మానంకి వీరికి కావాల్సిన ఓట్లు 26 ఉంటే సరిపోతుంది కానీ అంతకు మించి ఓటర్లుని కలిగి ఉండటం వల్ల తీర్మానం సజావుగా వీగే అవకాశం మాత్రం ఉంది. ఈ నెల 15 లోపు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ సునాయాసంగా ఏర్పాటు చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఇక చైర్మన్ గా ఆయనకు దగ్గరగా వుండే ఆపద సమయంలో ఆయనకు వెన్నంటు ఉండే ప్రధాన అనుచరుడు బుర్రి శ్రీనివాస్ రెడ్డి కి కానీ ఎన్నికలో సహకరించిన అబ్బాగోని రమేష్ కి ఇచ్చే అవకాశం కనిపిస్తుంది. అలాగే వైస్ చైర్మన్ పదవిని మైనార్టీ వర్గాలకు చెందిన వారికి ఇచ్చే అవకాశాలు బాగా కనిపిస్తున్నట్లు నల్లగొండ ప్రజలు అనుకుంటున్నారు. మొత్తానికి మొట్టమొదట అధికారంలోకి రాగానే నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ కి చెందిన మున్సిపల్ చైర్మన్ పదవిని లాక్కోబోతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సహకార సంఘాల బలోపేతానికి కృషిచేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్, టెస్కాబ్ వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి జాతీయ ఉత్తమ అవార్డుకు ఎంపికైన సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య శాలువాతో ఘనంగా సన్మానిం శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గడ్డమిది రవీందర్ గౌడ్, జల సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, సోషల్ మీడియా కన్వీనర్ బాసాని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ సహకార బ్యాంకు అధ్యక్షుడిగా అవార్డుకి ఎంపిక అయిన నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డిని ఆలేరు పీఏసీఎస్ చైర్మెన్ మొగలిగాని మల్లేశం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పీఆర్టీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా భిక్షంగౌడ్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పీఆర్టీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా చిట్యాల మండలానికి చెందిన సుంకరి బిక్షంగౌడ్ ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం జరిగిన పీఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నిర్వహించిన ఎన్నికలో సుంకరి బిక్షం గౌడ్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా బిక్షం గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం అలుపెరగని పోరాటం చేస్తానని, అర్ధాంతరంగా ఆగిపోయిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు సజావుగా జరిగేట్లు కృషి చేస్తానని, సిపిఎస్ రద్దు, 317బాధితులకు న్యాయం జరిగేటట్ల పి ఆర్ టి యు కృషి చేస్తుంది అని తెలియచేసారు. ఈ సమావేశం లో రాష్ట్ర కమిటీ సభ్యులు గా చిట్యాల మండలం నుండి అసోసియేట్ అధ్యక్షులు 1 దంతూరి సైదులు గౌడ్ , అసోసియేట్ అధ్యక్షులు 2 గా మల్లికార్జున్ , ఉపాధ్యక్షులు గా కృష్ణమూర్తి ఎన్నిక కావడం జరిగింది. ఈసందర్భంగా వారికీ నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదం బిక్షపతి, చిట్యాల మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు రెబల్లె శరత్, బండ విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పంతంగి కరుణాకర్ గౌడ్, గరిశే అంజయ్య అభినందనలు తెలియచేసారు.



మహాలక్ష్మీ పథకాన్ని సవరించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మహిళలకు ఉచిత ప్రయాణాన్ని హేతుబద్ధంగా సవరించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ హనుమంతు కే జెండగెకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత ప్రయాణంలో చాలా అనర్థాలు, నష్టాలు ఉన్నాయన్నారు.. తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలని తెలియజేశారు. దీనివల్ల ధనవంతులైన మహిళల ఉచిత ప్రయాణాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. ఉచిత ప్రయాణం ప్రభావం ఆటో కార్మికులపై పడిందని, తద్వారా ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. నష్టాన్ని భరించడానికి ఆటోనడిపే కార్మికులందరికీ నెలకు రూ.3000 చొప్పున ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగస్వామి, వినోద్ యాదవ్, శ్రీను యాదవ్, సంజీవ, రాకేష్, శ్రీకాంత్, సాయి, నర్సింహా, తరుణ్ పాల్గొన్నారు.



సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గత కొన్ని నెలల నుండి పని చేయని సీసీ కెమెరాలను మరమ్మతులు చేయించాలని సిపిఐ చిట్యాల మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం డిమాండ్ చేశారు. గ్రామంలో తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామ చుట్టుప్రక్కల గ్రామాలు ఏపూరు, వెలిమినేడు, చౌటుప్పల్ లలో ఉన్న పరిశ్రమలలో వివిధ రాష్ట్రాల నుంచి ఎంతో మంది వలస కార్మికులు గ్రామాలలో అద్దె ఇళ్లలో కిరాయికి ఉంటున్నారని, అదేవిధంగా తాపీ మేస్త్రీలు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారిని తన కింద పనిలో పెట్టుకొని పనులు కొనసాగిస్తున్నారు, అదేవిధంగా గ్రామాలలో బేరాలు చేసుకుని బ్రతికే వారు కూడా గ్రామ ప్రజలు పనులలోకి వెళ్లిన సమయాలలో బేరాలకని వచ్చి ఊరు మొత్తం తిరిగి చూసుకొని ఈ యొక్క దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. గత మూడు నాలుగు రోజులుగా గ్రామంలో సుమారు నాలుగు నుండి ఆరుగురు ఇండ్లలో గుర్తుతెలియని దొంగలు చొరబడి నగదు బంగారు ఆభరణాలు లతోపాటు ఇంటి సామాగ్రిని కూడా దొంగతనం చేసి తీసుకెళ్లారని ఆరోపించారు దీనితో ప్రజలు భయాందోళనలతో ఉంటున్నారని అన్నారు దొంగతనాలతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ సమన్వయంతో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని తక్షణమే పాలకమండలి స్పందించి సీసీ కెమెరాలు మరమ్మత్తులు చేయించి గ్రామంలో మొత్తం సీసీ కెమెరాలు అమర్చి దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

పీవీటీ మార్కెట్ లక్కీడ్రా విజేతలకు బహుమతులు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

పీవీటీ మార్కెట్ హైదరాబాద్ 20వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రాలో విజేతలకు పీవీటీ మర్చంట్ కమిటీ అధ్యక్షులు కైరంకొండ ధనుంజయ ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. లక్కీ డ్రాలో గెలుపొందిన మొదటి విజేత అనుష్కకు రాయల్ ఎన్ఫీల్డ్ బైకును అందజేశారు. రెండో బహుమతిగా సిహెచ్ఎస్ఎన్ మూర్తి, లావణ్య, కే శ్రీనివాస్, వెంకట శివ ఆదిత్య రాజు, కే.అనిత, నవాజ్ అహ్మద్, సునీత, వి .మాధవి దేవిలకు హోండా యాక్టివా బండ్లను అందజేశారు. 11 మంది విజేతలకు 5000 వేలు 80 మంది విజేతలకు 3000 నగదు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో పివిటి మర్చంట్ కమిటీ ఉపాధ్యక్షులు బొడ్డు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి భువనగిరి శ్రీనివాసులు,సహాయ కార్యదర్శి తడక కృష్ణ,కోశాధికారి చెరుకు బిక్షపతి, డైరెక్టర్లు మానుపురి ప్రసాద్ కుమార్, రాపోలు సురేష్, పొట్ట రెడ్డయ్య, మడిచేటి పోచయ్య, భారత రాజేంద్రప్రసాద్, రచ్చ రాజు , తదితరులు పాల్గొన్నారు.



అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ సమావేశ మందిరంలో సోమవారం ఆర్ అండ్ బి శాఖ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్‌పల్లి ఔరవాణి, చౌడంపల్లి, నార్కట్‌పల్లి పట్టణ సూర్యనగర్ కాలనీలకు కనీసం తాగునీటి సౌకర్యం లేదు అని తెలిపారు, వెంటనే త్రాగునీటి సమస్యను తీర్చాలని అధికారులకు తెలియజేశారు.



వీరేశంను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశమును యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈనెల 20న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్, నియోజకవర్గ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి, నాయకులు బుడిగే స్వామి, బొంబాయి శీను, చిక్కుల శివ, బండారి ఆనంద్, బైరెడ్డి భాస్కర్ రెడ్డి, కాపుగంటి నరేష్ ఉన్నారు.



'సర్వే నెంబర్ 247లో భూదాన్ భూమి లేదు'

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని కురుమేడు గ్రామ రెవెన్యూ పరిధిలో 247 సర్వేనెంబర్ గలభూమి భూదాన్ భూమి కాదని, అందులో ఏ 2. 23 గుంటల భూమి గతంలో ఈ యొక్క భూమిని హైదరాబాదుకు చెందిన ముగ్గురు వ్యక్తులు వ్యక్తులు కొనుగోలు చేసి, ఆపై హైదరాబాదు వారి దగ్గర నుండి 247 సర్వే నెంబర్ లోని రెండు ఎకరాల 23 గుంటల భూమిని కొనుగోలు చేసి వెంచర్ చేసినానని భూమి కొనుగోలు చేసిన యజమాని అయిన



గుండెబోయిన శ్రీశైలం తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. 247 సర్వే నెంబర్లలోని భూమికి సంబంధించిన పహానిలు 1954- నుండి కొనుగోలు చేసిన నాటికి పూర్తి పహానిలు తీసుకున్నానని, అందులో ఏ కాలంలోనైనా, ఏ యొక్క సంవత్సరంలోనైనా భూదాన్ భూమి అని పహానిలలో రాసి లేదని, భూమి యొక్క వివరాలు పూర్తిగా హైదరాబాదులోని సీసీఎల్ఏ కార్యాలయంలో ఎంక్వయిరీ చేయించి భూమి భూదాన్ భూమి కాదని అక్కడ నుంచి సర్టిఫైడ్ కాపీ తీసుకువచ్చానని అన్నారు. అన్ని ఆధారాలతోటే భూమిని కొనుగోలు చేసినానని అన్నారు. 247 సర్వే నెంబర్ లోని రెండెకరాల 23 గుంటలు భూమి వాకిటి వెంకటయ్య దగ్గర నుండి జక్కుల రాములు కొనుగోలు చేసినారని తెలిపారు. జక్కుల రాములు మరనాంతం వారి వారసులైన ఐదు అన్నదమ్ములకు పౌతి ద్వారా వచ్చిందని వారి ఆర్థిక అవసరాల గురించి భూమిని అమ్మినారని వారు తెలిపారు. యొక్క భూమి వెంచర్ చేయుటకు నాలా అనుమతులు తీసుకొని డిటిసిపి లేఔట్ ప్లాట్లు అమ్ముకుంటున్నానని తెలిపారు. ఈ యొక్క భూమి పై కొంతమంది వ్యక్తులు మాపై కుట్రలతో రాజకీయంగా పడి, పడని వారు ఒక పత్రికా పేపర్లలో, ఎలాంటి ఆధారాలు లేకుండా, నిరాధారమైన ఆరోపణలు చేసి భూధాన్ భూమి అని రాయించి మాపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోపణలు చేసిన వారు ఎవరైనా ఆధారాలు తీసుకొని వస్తే ఎలాంటి శిక్ష కైనా సరే అని, లేనిచో అసత్య ప్రచారం చేసి పత్రికలలో యూట్యూబ్ ఛానల్ లో వాట్సాప్ లలో ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని అన్నారు. అందులో కొనుగోలు చేసిన ప్లాట్ల యజమానులు అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఎవరు భయపడనవసరం లేదని వారన్నారు.

భూదాన్ భూమి అని రికార్డుల్లో ఎక్కడా లేదు
తహసీల్దార్-శంషుద్దీన్

కుర్మేడు గ్రామ రెవెన్యూ పరిధిలోని 247లో గల రెండు ఎకరాల 23 గుంటల భూమికి సంబంధించిన రికార్డు పరిశీలించాం. భూదాన్ భూమి అని ఎక్కడా లభ్యం కాలేదు. పత్రికలో వచ్చిన ప్రకటన పట్ల ఎంక్వయిరీ చేస్తాం.

మా భూమి బుధన్ భూమి కాదు
జక్కుల వెంకటయ్య



మేము ఐదుగురు అన్నదమ్ములం.మా నాన్నగారైన జక్కుల రాములు వాకిటి వెంకటయ్య నుండి కొనుగోలు చేసినాడని, 247 సర్వేనెంబర్ లో రెండు ఎకరాలు 23 గుంటల భూమి మా నాన్న మరణాంతరం పౌతి ద్వారా పట్టా మార్పిడి చేయించుకున్నాం. కొనుగోలు చేసిన వారిపై దుష్ప్రచారం చేయొద్దు.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని రావులపెంట సమీపంలో మూసివాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గ్రామస్తులు సోమవారం పోలీసులకు అప్పగించారు. రావులపెంట సమీపంలోని రాత్రి, పగలు అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండడంతో గ్రామస్తులు కాపుగాసి పోలీసులకు అప్పగించారు. ఇసుక రవాణాకు ఆన్లైన్ అనుమతులేకున్నప్పటికీ గుట్టుగా ఇసుక తరలిస్తున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు. కొందరు ఇసుక ట్రాక్టర్లు యజమానులు అధికారులకు నెలవారి మామూళ్లు అందజేసి యదేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నట్లు ఆరోపించారు. అనుమతి లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ నాలుగు డాక్టర్లను పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.



వేములను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను కేతపల్లి కాంగ్రెస్ నాయకులు సోమవారం వీరేశం ఇంటి వద్ద కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జటంగి వెంకట నరసయ్య కోట పుల్లయ్య జటంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరి

హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయం శబరినగర్ మండల కాలపూజలో భాగంగా సోమవారం సుబ్రహ్మణ్య స్వామి షష్టి సందర్భంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఉదయం గణపతి హోమం వస్త్రాలంకరణ పుష్పాలంకరణ 108 కలిశాలతో ఆవుపాలతో గంధం విభూతి అత్యంత వైభవంగా అభిషేకం నిర్వహించారు. సుబ్రహ్మణ్యస్వామికి కళ్యాణం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలుగా జడల మల్లికార్జున్ లక్ష్మి చెన్న రాజు, గీత పంజాల, సతీష్ గౌడ్ శ్రీలత, ఉట్కూరు భాస్కర్ నాగమణ, గుడిమెట్ల సంగమేశ్వర రావు సౌజన్య, బసవరాజు రాగ రామారావు రాధా, ఆలయ చైర్మన్ బెలిదె వెంకటేష్, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు సెక్రెటరీ దిడ్డి సత్యం ఆలయ ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్ ఆర్గనైజ్ సెక్రెటరీ ఇరుకుల రామకృష్ణ, మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, చింత రవీంద్ర, సభ్యులు చీకటి మల్ల రాములు, మంచుకొండ వినోద్, సేవకులు కొడిత్యాల నాగరాజు ఉపేష్ చారి ఎంకోజి పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి నారీకేల మహా పడిపూజ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో సోమవారం దినేష్ గార్డెన్ లో అయ్యప్ప స్వామి పల్లె శ్రీనివాస్ 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భం పురస్కరించుకొని నరికేల మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు కలశాలతో నరికేళం తో, పుష్పాలతో పాత్రలో కూర్చోబెట్టి ప్రభాకర్ స్వామికి పూలతో అభిషేకం నిర్వహించారు. ఊరేగింపు చేశారు. 18 మెట్లు ఏర్పాటు చేసి ఎట్ల పడిపూజ చేసి ఆరతులు వెలిగించారు. అయ్యప్ప భక్తులు సామూహికంగా భక్తిశ్రద్ధలతో గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేరళ నుండి వచ్చిన అయ్యప్పలు , అయ్యప్ప గురు స్వాములు, అయ్యప్ప స్వాములు శివ స్వాములు , మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు బీఎస్పీ కార్యకర్తలు సన్నద్ధం కావాలి

నవతెలంగాణ-చండూరు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు, మున్సిపల్ ఎన్నికలకు బీస్పీ కార్యకర్తలు పోటీలో సనదం కావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నేరెళ్ల ప్రభుదాస్ పార్టీ సీనులకు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు ఈ దేశంలో అగ్రవర్ణాలుగా , బహుజనులపై పాలిత్తులుగా మరి చట్టసభల్లో బహుజనులకు ప్రాతినిధ్యం లేకుండా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో బి ఎస్ పి పార్టీ గెలిపి లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మునిసిపల్ ఉపాధ్యక్షులు నల్లగంటి మల్లేశం, జిల్లా బివిఎఫ్ కన్వీనర్ కురుపాటి సామ్రాట్ కిరణ్, మునుగోడు బివిఎఫ్ కన్వీనర్ పోలే రమాశంకర్, శోభన్, మహేష్, మండల సభ్యులు పులకరం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చలిప్రభావం నుండి నారుమడిని రక్షించుకోవాలి

మండల వ్యవసాయ అధికారి కల్యాణ్ చక్రవర్తి

నవతెలంగాణ-దామరచర్ల



చలి ప్రభావం నుండి వరి నారుమడి రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి కోరారు. మండలం లోని కేశవాపురం గ్రామంలో సోమవారం వరి నారుమళ్లను పరిశీలించిన అనంతరం మాట్లాడారు.యాసంగి లో చలి ప్రభావం తో నారు మడులలో నారు ఎదగక పోవటం తోపాటు, ఆకులు పసుపు, ఎరుపు రంగులోకి మారడం జరుగుతుందని చెప్పారు. కొన్నిసార్లు నారు చనిపోవటం తో రైతులు నష్టపోయే ప్రమాదం కూడా ఉన్నట్లు చెప్పారు. ఇందుకు గాను రైతులు తీసుకోవాల్సిన చర్యలను ఆయన వివరించారు.

1. సాయంత్రం వేళలో నారుమడిలో నీరు తీసివేసి, పగటిపూట వెచ్చటి నీరు పెడుతూ ఉండాలి.

2. రోజూ సాయంత్రం ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలు అమర్చి దానిమీద సన్నటి ప్లాస్టిక్ షీట్ లేదా కల్లాల పట్టాలు తో నారుమడి మీద కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలి.

3. జింకు లోపం వలన ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడుతాయి. కావున జింకు సల్ఫేట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

4. నారు ఆరోగ్యంగా పెరగడడానికి యూరియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియా కి 2 గ్రాముల కార్బెండాజిమ్ ం మాంకోజెబ్ మిశ్రమ మందును కలిపి పిచికారీ చేయాలి

5. కాండం తొలుచు పురుగు బారినుండి కాపాడుకోడానికి కార్బొఫురాన్ 3 జి గుళికలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాలి.

6 . చలి తీవ్రత ఎక్కువ ఉండి మంచు తో కూడిన వాతావరణం ఉన్నచో అగ్గి తెగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా ట్రైసైక్లేజాల్ 0.6 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచికారీ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏం రమేష్ వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

గాయపడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం భువనగిరి పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన ముసునూరి వెంకటేశం (58) విధినిర్వహణలో భాగంగా ఆదివారం ఉదయం మోటార్ సైకిల్ పై గ్లాస్ కంపెనీకి వెళ్తూ మార్గమధ్యలో నల్లగొండ రోడ్ లోని పెట్రోల్ బంక్ సమీపంలో నల్లగొండ వైపు నుండి భువనగిరి వైపు వస్తున్న



గుర్తు తెలియని డీసీఎం డీకొట్టడం తో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. మృతునికి భార్య ఒక కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. మృతుని కుమారుడు చంద్రశేఖర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ నాగరాజు తెలిపారు.

పీఎం విశ్వకర్మ యోజన పథకంపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం గురించి అవగాహన సదస్సు చిట్యాల పట్టణ కేంద్రంలో వీజీఎస్ గార్డెన్లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యుడు బూర నర్సయ్య గౌడ్ హాజరైనారు. ఈ పథకం ద్వారా 18 చేతివృత్తులు వారికి ఐదు రోజుల నైపుణ్య శిక్షణ ఇస్తూ సర్టిఫికెట్ ఇచ్చి 15వేల రూపాయల విలువ చేసే వృత్తి సామాగ్రి ఇచ్చి 3 లక్షల రూపాయల వరకు 5 శాతం రుణ సదుపాయం ఎలాంటి జమానత్ లేకుండా కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ బిజెపి నాయకులు నకిరేకంటి మొగులయ్య ,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండల పరిధిలోని వెలిమినేడు గ్రామానికి చెందిన రూపని మహేష్ అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబానికి రూ.5,000లను సాయం చేశారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుర్కంటి సత్తిరెడ్డి, కాటం సత్తయ్య, ఏనుగు సుధాకర్ రెడ్డి, అంశాల సత్యనారాయణ, నాతి గోపాల్ దేశమైన మల్లేష్ ఉన్నారు.